భారతి
సాహిత్య మాసపత్రిక
చదవండి !

ANDHRA PATRIKA
Regd. NO. H/HD. 231
ఉదయం

ఆంధ్రపత్రిక

PUBLISHED SIMULTANEOUSLY FROM HYDERABAD & VIJAYAWADA

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

హైదరాబాదు శుక్రవారం 27-5-88 సంపుటం : 75 సంచిక : 56 పుటలు : 8 వెల : రు. 1.00

అమృతాంజన్ లిమిటెడ్‌వారి విశిష్టమైన ఆముదము
CASTOR OIL
శుద్ధి చేయబడి, వాసన లేనిది.
Amrutanjan Limited

ప్రాంతీయపార్టీలే శరణ్యం: ఎన్టీఆర్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

శాతవాహనపురం, మే 26 : దేశం ఈరోజు రాజకీయంగా ఎదుర్కొంటున్న అనర్థాలకు ఏకైక పరిష్కారం ప్రాంతీయ పక్షాలేనని ముఖ్యమంత్రి, తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు శ్రీ ఎన్.టి. రామారావు అన్నారు. ఇక్కడ జరిగిన ఒక పత్రికాగోష్ఠిలో ప్రసంగిస్తూ శ్రీ రామారావు, రాష్ట్రాల అభివృద్ధినీ, సోషలిజం లక్ష్యాన్ని సాధించగలిగింది ప్రాంతీయ పార్టీలు మాత్రమే అన్నారు.

దేశంలోని ప్రాంతాలలో ప్రతిపక్షాలను పటిష్టం చేయాలని తమ పార్టీ కోరుకున్నదన్నారు. అన్ని ఎన్నికలలో కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఒకేఒక అభ్యర్థిని ఇతర పార్టీలన్నీ కలసి నిలబెట్టాలని ఆయన అన్నారు.

రాజకీయ పక్షం సహకార సమాజ్య అవసరమని కాము బుధవారం నాడు యిచ్చిన సందేశాన్ని వివరిస్తూ శ్రీరామారావు ప్రతిపక్ష ప్రాంతీయ పార్టీలన్నీ ఒక సమాజ్యగాను, కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు మరోసమాజ్యగాను ఏర్పడాలన్నదే తమ అభిమతమన్నారు.

ప్రతిపక్షాల సమైక్యతకు కాము ప్రయత్నిస్తూ వచ్చామనీ, అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతిపక్ష సమావేశాన్ని విజయవాడలో ఏర్పాటు చేశామనీ, అలాంటి సమావేశం ఏర్పాటు చేసిన మొదట వ్యక్తికానేనని శ్రీ రామారావు అన్నారు.

"నేను విధి ప్రేరితుడిని. విధిలో విశ్వాసం కలవాడిని. పాపులారిటీవల్ని రాజకీయాలలోకి వచ్చానంటే విధి విలాసం. దేశంలో కాంగ్రెస్ దుష్ట పాలనను అంతమొందించడంలో విజయమో వీర స్వర్గమో తేల్చుకుంటున్నాను" అని తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు అన్నారు.

గురువారం ఉదయం తె.దే. పార్టీ సౌరభ్య సంఘం సమావేశం అనంతరం మంత్రి రామారావు విలేకరులతో మాట్లాడుతూ "దేశంలో అనర్థాలకు, కాంగ్రెస్ పాలన కొనసాగడానికి మనమే కారణం" అని అన్నారు.

కాంగ్రెసేతర ప్రతిపక్షాలు అవి జాతీయపక్షాలైనా, ప్రాంతీయ పార్టీలు అయినా సమైక్యమైతేనే ఎన్నికలలో కాంగ్రెస్‌ను ఓడించడం సాధ్యమవుతుందని అయన అన్నారు.

మహానాడు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అయిదు హుండీలలో గతవారాలు రోజులలో రు22,32,191లు వసూలు అయినట్లు అయన ప్రకటించారు.

స్వాతంత్ర్యం రాకముందు వున్న నిజమైన కాంగ్రెస్ యిప్పుడు లేదని యిప్పటికున్నది 'దిక్కుమాలిన గుడ్డలో ఒక పీలిక' మాత్రమేనని శ్రీ రామారావు అన్నారు.

మహాత్మాగాంధీ, సర్దార్‌పటేల్ వంటి మహానాయకుల సిద్ధాంతాలు కాంగ్రెస్ పాలనలో మీలించిపోయాయని, తరువాత వచ్చిన నాయకులు, త్యాగం, స్వాతంత్ర్యసోరాలంటే తెలియలేదని అయన అన్నారు.

వారు దేశ ప్రయోజనాలను విస్మరించి, స్వార్థపూరిత విధానాలను అనుసరించి పదవులపెంపుడి పదుగులుతీశారని అయన ఆరోపించారు.

దమ్బుకోసం పరిశ్రమలు, లైసెన్సులను అమ్ముకోవడం, ముడుపులు, స్వంత ప్రతిష్ఠను పెంచుకునే విధానాలు, అధికారదుర్వినియోగం నేటి విధానమైపోయాయని అయన విమర్శించారు.

'ఓటర్లు మూఢులని వారు భావిస్తున్నారు. వారు అత్మలను తాకట్టు పెట్టారు' అని అయన ఆరోపించారు. అందుకే ప్రజలు మార్పును కోరి తెలుగుదేశం పార్టీకి అధికారం అందించారు" అని అయన అన్నారు.

35ఏళ్ళ కాంగ్రెస్ పాలనలో దేశం అంతటికీ తెలుగు వారు "మద్రాసీలు"గానే మిగిలారని, అప్పుడు మాత్రమే ఆంధ్రప్రదేశ్ ప్రజలు సాంస్కృతికంగా, భాషపరంగా ప్రత్యేకతను గుర్తింపచేసుకుంటున్నారని అయన చెప్పారు.

తన మార్గంలో కాంగ్రెస్ (ఐ)వారు ఎన్నో అడంకాలు కల్పించారని, తనపై అవినీతి, అవకతవకలకు సంబంధించి ఎన్నో ఆరోపణలను చేశారని అయన అన్నారు. "కాంగ్రెస్ పార్టీ మాపట్ల పనబట్టినట్లు, స్వార్థపూరితంగా వ్యవహరిస్తోంది. తె.దే.పై, ఎన్టీ ఆర్‌పై అవినీతి, అవకతవకల ఆరోపణలు చేయటం కాంగ్రెస్ సంస్కృతిలో ఒక భాగం" అని శ్రీ రామారావు విమర్శించారు.

"రాజకీయ నాయకులు పబ్బుకోసం తమను తాము అమ్ముకొన్నంత కాలమూ దేశానికి విముక్తిలేదు" అని శ్రీ రామారావు అన్నారు.

మహాత్మాగాంధీ, సర్దార్‌పటేల్ వంటి మహానాయకుల సిద్ధాంతాలు కాంగ్రెస్ పాలనలో మీలించిపోయాయని, తరువాత వచ్చిన నాయకులు, త్యాగం, స్వాతంత్ర్యసోరాలంటే తెలియలేదని అయన అన్నారు.

వారు దేశ ప్రయోజనాలను విస్మరించి, స్వార్థపూరిత విధానాలను అనుసరించి పదవులపెంపుడి పదుగులుతీశారని అయన ఆరోపించారు.

దమ్బుకోసం పరిశ్రమలు, లైసెన్సులను అమ్ముకోవడం, ముడుపులు, స్వంత ప్రతిష్ఠను పెంచుకునే విధానాలు, అధికారదుర్వినియోగం నేటి విధానమైపోయాయని అయన విమర్శించారు.

'ఓటర్లు మూఢులని వారు భావిస్తున్నారు. వారు అత్మలను తాకట్టు పెట్టారు' అని అయన ఆరోపించారు. అందుకే ప్రజలు మార్పును కోరి తెలుగుదేశం పార్టీకి అధికారం అందించారు" అని అయన అన్నారు.

తన ఆకర్షణశక్తి వల్లనే పార్టీ నిలబడిందని, పార్టీలో ఎంతకాలం వుంటానో తెలియదని యువకులు, కొత్త రక్తం పార్టీలోకి రావాలని అయన అన్నారు.

తనకంటే సమర్థుడైన వ్యక్తిని ఎంపికచేసుకోగలిగితే అప్పుడే ఉద్యక్ష పదవినుంచితప్పుకుంటానని శ్రీరామారావు అయన అన్నారు. యీ మాటలుఅనగానే "వద్దేవద్దు-వద్దేవద్దు" అనికమిటీ సభ్యులు కేకలు వేశారు.

అయిదేళ్ళలో పార్టీ విజయాలు, వైఫల్యాలను గురించి సరిగా 60నిముషాల సేపు సాగిన తన ఉపన్యాసంలో సమీక్షిస్తూ అధ్యక్షుడిగా, మనిషిగా, అవేశంగల వ్యక్తిగా కొన్ని తప్పులు చేశానని, అది బయటకు చెప్పరాదనీ, తనలోనే వుండిపోవాలని శ్రీరామారావు అన్నారు.

ఎన్నికల సంస్కరణలను ప్రవేశపెట్టానని, అన్ని పార్టీలలో సంప్రదింపులు జరిపానని, అయితే సెలక్ట్ కమిటీకి పంపటం పొరపాటు అయినదని అంటూ వాదనలు అమలు చేయలేకపోయినందుకు క్షమాపణ కోరుతున్నానని అయన అన్నారు.

బజారు మనుషులు నోట్లు సంపాదించారు

"ఇందిరా కాంగ్రెస్‌లో చిరిగిపోయిన చింపిరి గుడ్డ రాజకీయ వ్యవస్థ మరికొంటగా మారింది. బజారు మనుషులు నోట్లు సంపాదించారు.

అంధకార సమాజానికి ఒక కొత్త వెలుగు వచ్చిందని నాకు దాదాపు ఒప్పించారు. నేను తె.దే.లో చేరమని ఎవరినీ అడగక పోయినా ఎందరో వచ్చి చేరారని కొందరు పదవుల కోసం వచ్చి వుండొచ్చు. ఈ రాతి మనిషి వద్ద తమ ఆటలు సాగవని కొందరు గ్రహించారు. కొన్ని ప్రయత్నాలు చేసి సాగక బయటకు పోయారు" అని శ్రీ రామారావు అన్నారు.

గత ముఖ్యమంత్రులు శ్రీ బ్రహ్మానంద రెడ్డి, శ్రీ విజయభాస్కరరెడ్డి, శ్రీఅంజయ్య వంటి వారు తననెంతో గౌరవించారని అయితే రాజకీయంగా మాత్రం ఎక్కడా రాజీపడబోమని అయన అన్నారు.

"కొన్ని విధానాలు అమలుపరిచాము. కొన్ని చేయలేక పోయాము. ఎందుకు చేయలేక పోయాన, అని బాధపడుతున్నాము. చౌక ధాన్యం పథకం జనజీవన్మార్గాలకు గృహనిర్మాణం, తెలుగు భాషకు, తెలుగు వారికి గుర్తింపు గౌరవం, విద్యా సంస్కరణలుఅధికార వికేంద్రీకరణం, మాండలిక రాజ్యాంగ విధానం, దృశ్యశ్రవణ బోధన విధానం, ఏకగవాక్ష విధానం దాతికి యిచ్చిన వరాలు. కర్షక పరిషత్ ఏర్పాటు విప్లవాత్మక ప్రయోగం, ప్రపంచంలో యెక్కడా లేని విధంగా రైతులకు గుర్తింపు లభిస్తోంది" అని శ్రీ రామారావు అన్నారు.

"నన్ను పదవిలో ఏమాత్రం అనీతి ప్రవేశించినా కోటిశ్వరుడు వంటనే చేరా ప్రజలు సహించరు" అని అయన హెచ్చరించారు.

"ఎన్నో విధానాలను చేపట్టాము. ప్రచారం చాలదు. గొంతు పూడిపోయింది. కొన్ని బోట్లకు వెళితే మీ వాళ్ళు రావటం లేదని అంటున్నారు. అనుబంధ సంస్థలలో సమన్వయం లేదు. రం అవకాశాన్ని కొందరు అసరాగా తీసుకుంటున్నారు. 21 గంటలు పని చేస్తున్నాను. అ రెండు మూడు గంటలయినా నిద్రపోను పార్టీకి అంకితం అవుదామని అనుకుంటున్నాను" అని అయన అన్నారు.

తన అశక్తతను తాను దాచ్చుకోవడం,

(మిగతా 8 వ పేజీలో)

నక్సలైట్ల పట్టివేత

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, మే 26 :

జంటనగరాల్లోగా, జంటనగరాల శివార్లల్లోగా విధ్వంస కాండకూ, హత్యాకాండకు పాల్పడిన కొందరు నక్సలైట్లను పోలీసులు నిర్బంధంలోకి తీసుకున్నారని అనధికారికంగా తెలిసింది.

గత నాలుగు అయిదు రోజులుగా పోలీసులు తీవ్రంగా గాలించి అనుమానాస్పదులైన కొందరిని అరెస్టు చేశారనీ, జరిపిన ఇంటరాగేషన్‌లో వారిలో కొందరికి దాదులతో, జయానంద్ హత్యతో సంబంధమున్న వారిగా తేలిందని తెలిసింది.

క్యావెల్రీ ఫ్యాక్స్, నాగులపల్లి వైట్నేస్టేషన్, పటాన్‌చెరు పెట్రోల్ ఎక్స్‌చేంజ్‌పై దాడి జరిపిన వ్యక్తులు పట్టుబడిన వారిలో వున్నట్లు తెలిసింది.

లక్ష రూపాయల నష్టం

ఇదిఇలావుండగా ధ్వంసమైన పెరిగా ఎక్స్‌చేంజ్‌ను దాడి జరిగిన రోజే తెల్లవారుజామునకంతా పునరుద్ధరించడం జరిగిందనీ, నక్సలైట్లు జరిపిన దాడివల్ల ఎక్స్‌చేంజ్‌లో సుమారు లక్ష రూపాయలు అత్తెసరుష్టం వాటిల్లివుండొచ్చనీ హైదరాబాదు సెంట్రల్ టెలికమ్యూనికేషన్స్ ఏరియా డైరెక్టర్ శ్రీ మురళీకృష్ణ ప్రజలకిచ్చి తెలిపారు.

బెంగుళూరులో సత్యం అరెస్టు

అనంతపురం జిల్లాలోని సెంట్రల్ అర్గనైజింగ్ కమిటీ నాయకుడు సత్యనారాయణ అలియాస్ సత్యం అలియాస్ దాసరి సత్యారావును బెంగుళూరు పోలీసులు అరెస్టు చేశారు. ఉపకొండ ప్రాంతంలో అనేక నేరాలలోని అత్యాచారాలకు పాల్పడిన ఈ అజ్ఞాత తీవ్రవాది బెంగుళూరులోని కొండపి నాయకులను కలుసుకోవడానికి వెళ్ళినప్పుడు పోలీసులు అరెస్టు చేసి ఒకపాడుగడ్డను పెక్కు తూటాలను స్వాధీనం చేసుకున్నారు.

అతనిపై అనంతపురంలో పెక్కు కేసులు సమోదయి వుండటంతో అక్కడకు తీసికొని రావటానికి ఇంటరిమ్స్ అధికారాలు బెంగుళూరు వెళ్ళారు.

28సదస్సుప్రధానాంశంప్రతిపక్షఐక్యతే

శాతవాహనపురం (విజయవాడ), మే 26

వారంరోజులుగా సాగుతున్న మహానాడు చివరిమహాసభలకు రంగం సిద్ధమవుతోంది.

రాజకీయపరంగా ప్రాధాన్యమైన ప్రతినిధుల సమావేశం శుక్రవారంనాడు జరుగుతుంది. తరువాత జాతీయ ప్రతిపక్ష నాయకుల సమావేశం మే 28న ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి.రామారావు అన్నదినంనాడు జరుగుతుంది.

ప్రతినిధుల సమావేశంలో ప్రధానాంశం అధ్యక్షుని ఎంపిక, కార్యవర్గసభ్యుల ఎన్నికలు. ఈ సభలో రాష్ట్ర, జాతీయ అంతర్జాతీయ అంశాలపై తీర్మానాలు చేస్తారు. ఈ ప్రతినిధుల సమావేశానికి ఏర్పాట్లను పూర్తిచేయటానికివీలయ నిర్వాహకసంఘం బుధవారం, గురువారం సమావేశమై చర్చలు సాగించింది. గురువారం నాటి సమావేశంలో 20 బృందాలుగా చర్చలు సాగిస్తారు.

మహానాడు ప్రారంభమైన నాటి నుండి తె.దే.పార్టీలోని వివిధ విభాగాల సమావేశాలు జరిగినా రాజకీయ ప్రాధాన్యం కల చర్చలు సాగలేదు. ఇన్నాళ్లూ యీ సమావేశాలు రాజకీయ సదస్సులవలె కాకుండా "మేళా" వలె జరిగాయి

ఇప్పుడు జాతీయ ప్రతిపక్షనాయకుల సమావేశాలు, పార్టీ అధ్యక్షుడు, కార్యవర్గ ఎన్నికల రంగంలో మహానాడు రాజకీయ ప్రాధాన్యంకల దశకు చేరుకోంది.

28న జరుగనున్న జాతీయ ప్రతిపక్ష నాయకుల సమావేశానికి కర్నాటక ముఖ్యమంత్రి శ్రీ రామకృష్ణహెగ్డే, బి. జె. పి అధ్యక్షుడు శ్రీ ఎల్. కె. అద్వానీ, పార్టీ నాయకుడు శ్రీ ఎ. బి. వాజ్‌పేయి, అస్సాం హోంమంత్రి శ్రీ భృగు కుమార్ ఫూకాన్ హాజరవుతున్నట్లు తెలుస్తోంది. ఈ సమావేశం ప్రతిపక్ష "సదస్సు"గా కాకుండా యిష్టాగోష్ఠి సమావేశంగా వుంటుందని తె. దే. ప్రతినిధి అన్నారు.

ఈ సమావేశం చర్చలలో ప్రతిపక్ష సమైక్యత ప్రధానాంశం అవుతుంది. విజయవాడలోని ఒక ప్రయివేటు భవనంలో యీ సమావేశం జరుగుతుంది. దీనిలో పాల్గొనటానికి ప్రతిపక్ష నాయకుడు శ్రీప్రకాశం నాయుడు విజయవాడకు చేరుకుంటారు. అయితే ఉభయ కమ్యూనిస్టు పార్టీలూ యీ సమావేశానికి హాజరు కావటానికి తిరస్కరించాయి.

మహానాడు చివరినాడు కళ్ళుపండుగ, వీనులవిందు

(కె. ఎస్. ప్రకాశరావు)
శాతవాహనపురం (విజయవాడ)
మే 26:

తెలుగుదేశం పార్టీ అరవ మహానాడు సమావేశాలను పురస్కరించుకుని ఈనెల 22వ తేదీ నుంచి ఈరోజు వరకు మహానాడు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వినోద సాంస్కృతిక కార్యక్రమాలలో రాష్ట్ర నలుమూలల నుంచి దాదాపు రెండు వేల మంది కళాకారులు పాల్గొన్నారని ఏడురోజుల పాటు జరిగే సాంస్కృతిక వినోద కార్యక్రమాలకు దాదాపు ఒక లక్ష 50వేల రూపాయలు అవ్వు అవుతుందని అంచనా వేసినట్లు సమాచార పౌర సంబంధాల శాఖ ఉపమంత్రి శ్రీ దాడి వీరభద్రరావు గురువారం విలేకరులకు తెలిపారు.

వివిధ రకాల సాంస్కృతిక వినోద కార్యక్రమాల పోటీలలో వెయిసుంది కళాకారులు పాల్గొన్నారని అయన చెప్పారు.

28వ తేదీ చివరిరోజైన మహానాడు సమావేశాలలో ఉదయం 8గంటలనుంచి 10 గంటలవరకు అన్ని రకాల జానపద రూపాలు పూర్తి స్థాయిలో ప్రదర్శనలు ఉంటాయనీ అయన తెలిపారు.

ఇప్పటివరకు వినోద సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న కళాకారులు కాకుండా 20 జానపద కళాకారుల బృందాలు ఈరోజు నుంచి 28వ తేదీ వరకు ప్రదర్శనలు ఇస్తాయని అయన తెలిపారు.

మహానాడులో ప్రతిరోజు సాయంత్రం నిర్వహించే వినోద సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొంటూనే 800 మంది కళాకారులనుంచి ఎంట్రీలు వచ్చాయని అయితే సమయం తక్కువ వున్నందున తక్కువ మంది కళాకారుల బృందాలను ఎంపిక చేసినట్లు అయన తెలిపారు.

28వ తేదీ సాయంత్రం జరిగే సాంస్కృతిక కార్యక్రమాలలో ఆనంద్ పార్టీచే సంగీత విభావరి ఏర్పాటు చేస్తున్నామని ఈ కార్యక్రమంలో ప్రముఖనిర్మాతయితడు శ్రీఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం, శ్రీమతి పి. సుశీల, కుమారి ఎస్. పి. శైలజ ప్రభృతులు పాల్గొంటున్నారని అయన తెలిపారు.

28వ తేదీ ఉదయం 8 గంటలకు జానపదకళా నృత్యాలు, 3 గంటల నుంచి రాత్రి రెండు గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని అయన తెలిపారు.

ఈ ప్రాంగణంలో యిప్పటి వరకు జరిగిన కార్యక్రమాలలోకొయనృత్యాలు నగరాలు, చెక్కభజనలు, కర్రసాములు, వేరనాట్యం, బుర్రకథలు, హరికథలు ఏకపాత్రాభినయాలు ప్రధానమయినవని అయన తెలిపారు.

భార్య హత్య, భర్త అరెస్ట్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, మే 26 :

భార్య నడవడికను అనుమానించి చివరికి దారుణంగా ఆమెను హత్య చేసిన ఒక రిక్షా కార్మికుడిని నడిగడ్డ పోలీసులు అరెస్టు చేశారు.

హైదరాబాద్ ప్రాంతంలోని శంకర్ (పేర్) లో (20)లో రెండేళ్ళ క్రితం పెళ్ళయింది. అయితే అతను ఆమె పిల్లాన్ని వంకిస్తూ హింసించేవాడనీ, చివరికి మొన్న ఒక నేరమూ భార్యను తీసికెళ్ళాడని తిరిగొచ్చే సమయంలో ఆమెను కత్తితో పొడిచి చంపేశాడని పోలీసులు తెలిపారు.

భార్యని పొడిచి చంపేశాక శంకర్ తన భార్యను కొంపకు తీసుకెళ్ళి కిన్నాడేనని తీసుకెళ్ళి చంపేశాడని ఆమె బిడ్డకు చేశాడని అయితే ఇదంతా అంటే హత్యకు పాల్పడినట్లు తెలిసి అరెస్టు చేశామని పోలీసులు తెలిపారు.

పొంగెత్తిన మహిళాభిమానం

కుంటున్నాడు.

అయన ప్రతిరోజు ఉదయం తమ కుటీరంనుంచి జీప్‌లో వచ్చి వారికి దర్శనం యిస్తున్నారు. అ సిదవ యీ మహిళలు స్టాలులో రామారావును అనేక రకాల సినిమా స్టిల్స్‌లో చూస్తున్నారు.

స్టాల్‌కు ఎన్టీఆర్–నటరత్న, ప్రజారత్న అని నామకరణం చేశారు. ఆ స్టాల్‌లో రెండు పెద్ద రథాలవుట్స్ వున్నాయి. ఒకటి ముఖ్యమంత్రిగా, చిత్రాలు నిర్మాణమయినా కూడా వాటి ద్వారా తెలుస్తున్నది. ఎన్నాళ్ళు ఏ చిత్రం నడిచింది వివరిస్తున్నాయి.

అభిమానులు చిత్రించిన బొమ్మలు కూడా వున్నాయి. ఒక బోర్డు ఎన్.టి.ఆర్, తారాగణ్ని చూపిస్తున్నది. గ్రహాలు ఏస్థానంలో వున్నాయి. దాని వలన కలిగే పరిణామాలు వివరంగా చూపుతున్నాయి.

కేంద్రంకూడా రుణాలు మాఫీచేయాలి: బాబు

(ఆంధ్రపత్రికా ప్రతినిధి)
శాతవాహనపురం, మే 26:

ప్రకాశం, గుంటూరు జిల్లాలలో ప్రస్తుతమున్నట్లు రుణాలు మాఫీ చేయాలని రాష్ట్ర కర్షక పరిషత్ అధ్యక్షుడు శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు, ఎం.ఎల్.సి శ్రీ యలమంచి, నిమ్మాడి గపమాలం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

పరిమిత భూములు ఉన్న రాష్ట్ర ప్రభుత్వం పైనుంచి పన్నీరుగా చేసిన పథకాన్ని కేంద్రం బలపరిచి రీషెడ్యూలు చేయాలని కోరారు.

ప్రస్తుతమున్న పైనుంచి తీరిన ఆర్థికస్థితిలో ఉన్నారని, జాతీయ బాంకులు మొత్తం రు55 కోట్లు బకాయి పడి ఉన్నారని, కాయిలాపడిన పరిశ్రమలకు రు7500కోట్లు రాయితీ యిచ్చిన కేంద్ర ప్రభుత్వం దీనిని లెక్కలోకి తీసుకోలేదని వారు చెప్పారు.

ప్రకాశం, గుంటూరు జిల్లాలలోని ప్రస్తుతమున్నంతలో ఏదో కేంద్రానికి రు 1.5 కోట్లు ఎక్కువగా బకాయి పడ్డారని శ్రీ బాబు చెప్పారు.

మంత్రుల కలవరం

(కె.ఎస్.ప్రకాశరావు)
శాతవాహనపురం
(విజయవాడ), మే 26

తెలుగుదేశం పార్టీ పదవులలోను, ప్రభుత్వ పదవులలోను రెండు పర్యాయాల మించి ఎవరూ ఉండడానికి వీలులేదని ముఖ్యమంత్రి పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎన్.టి.రామారావు అన్నారు. మహానాడు సమావేశాల ప్రాంగణములో తీసుకున్న నిర్ణయం స్పష్టం చేయటం మంత్రులలోను, పార్టీ కార్యకర్తలలోను కలవరం సృష్టించింది.

పార్టీలోను ప్రభుత్వంలోను కొత్త తరాన్ని ప్రోత్సహించి యువశక్తికి ప్రాధాన్యం ఇవ్వడానికి ఈ నిర్ణయం తీసుకొంటున్నామని ముఖ్యమంత్రి ప్రకటించడం పలువురు మంత్రులు, పార్టీ కార్యకర్తలు పదవుల్లో ఉన్నవారికి ఆందోళన కలిగించింది. ప్రస్తుతం ప్రభుత్వంలోనూ, పార్టీలోనూ ఉన్నవారిలో అత్యధిక శాతం యువతరం, రాజధానుల్లో ప్రొత్సాహం ప్రదేశించిన వారే.

ముఖ్యమంత్రి ప్రకటనయుపదేశంలోని కొందరు మంత్రులు దీర్ఘ సమస్తాపం వ్యక్తంచేశారు. పార్టీ అధ్యక్షుడు తమ పదవులు ప్రజలలో పార్టీ ప్రతిష్టను ప్రజలలో భద్రతను అంచనా వేసి ఇవ్వడం జరుగుతుందని అయనచెప్పారు. ధన ప్రభావం పోతేనే ప్రజాస్వామ్యానికి ముక్తి అని అయన అన్నారు. అప్పుడే దేశానికి కూడా ముక్తి లభిస్తుందనీ అయన తెలుగుదేశం పార్టీలో చేరి మంత్రులయిన వారు ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉన్నతపదవులు అలంకరించిన వారు. ముఖ్యమంత్రి ప్రకటన వల్ల తమకు పార్టీలో భవిష్యత్ హామీనని బాహాటంగా వర్ణించుకొంటున్నారు.

నీతి, నిజాయితీ, చిత్తశుద్ధిలో పార్టీ ప్రతిష్టను పరిరక్షించడానికి తన జిల్లాలో కాంగ్రెస్ (ఐ) పార్టీ గుడిచిపెట్టుకొని పోవడానికి అహర్నిశలు పాటుపడిన వారికి రెండు పర్యాయాలు అనంతరం పదవులు ఇవ్వమని ముఖ్యమంత్రి ప్రకటించడం వారిని నిరుత్సాహపరచిందని ఒక మంత్రి వ్యాఖ్యానించారు.

ముఖ్యమంత్రి ప్రకటన కార్యరూపం దాల్చితే ప్రస్తుతం పార్టీలో ఉన్నవారు మరుగున పడిపోయి అనరాని ఉన్నారు అనుకుంటున్నారు. తె.దే.లోకి ఎం. పి. ఎం. ఎల్. ఎల్. సి. మంత్రి పదవులు చేపట్టడానికి తాము త్యాగం చేసి రూపాయలూ ఖర్చు చేయమని వచ్చిందని అప్పులు పగం ఉన్నవారని వచ్చిందని మరొక మంత్రి అన్నారు.

ముఖ్యమంత్రి ఎన్. టి. రామారావు ప్రకటన పార్టీ ప్రతిష్టకు దోహద పడుతుంది అనుకుంటే అనేమ్మటిదర్గం పార్టీ కుటుంబం లో చీలికకు దారితీయవచ్చునని ఒక పార్టీ మెంబరు అభిప్రాయపడ్డారు.

పార్టీలోను యువతరానికి, యువశక్తికి ప్రాధాన్యత ఇవ్వడానికి తాను వ్యతిరేకం కాదని పార్టీ ప్రతిష్టకు పనిచేసే వారికి ప్రోత్సాహం ఇవ్వవలసిందేనని అయితే రెండు పర్యాయాలు పదవులు అలంకరించిన వారు మూడోసారి అవకాశం మాత్రం సమంజసంకాదని కోస్తా జిల్లాకు చెందిన మంత్రి వ్యాఖ్యానించారు.

ముఖ్యమంత్రి ప్రకటన అయనకు వర్తిస్తుందా, అని కొందరు ఎం. ఎల్. ఏలు అన్నారు.

1983సంవత్సరంలో తె.దే. పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తరవాత మంత్రులయిన వారు అ తరవాత మంత్రి వర్గం పడిపోయి ఎన్నికలు జరిగిన అనంతరం పార్టీ రెండోసారి మంత్రులయిన వారికి 1990నాటికి రెండు పర్యాయాలు మంత్రి పదవులు పూర్తి చేస్తారు.

ముఖ్యమంత్రి ప్రకటనద్వారా వారు మంత్రి పదవులు ఇతర పార్టీ పదవులు అడ్డుతగులుతాయి. ముఖ్యమంత్రి ప్రకటనవల్ల కర్షక పరిషత్ అధ్యక్షుడు శ్రీ చంద్రబాబునాయుడు, పార్లమెంటు నాయకుడు శ్రీ ఉపేంద్ర, వైద్య ఆరోగ్య, కాలుష్యమంత్రి శ్రీ దగ్గుపాటి వెంకటేశ్వరరావు ప్రభృతులు రెండుసార్లే చేయబడిన పదవులు వర్తించిన వారే. ముఖ్యమంత్రి ప్రకటన ద్వారా విరంతా వచ్చేసారి మంత్రి పదవులకు అనర్హులే.

కాంగ్రెస్(ఐ) పార్టీ నుంచి ఇతర పార్టీల నుంచి తె.దే.లోకి ప్రవేశించిన వారు చాలా మంది ఈ ప్రకటనను వ్యతిరేకిస్తున్నారు. ముఖ్యమంత్రి ప్రకటన భవిష్యత్‌లో చీలికకు దారితీయవచ్చునని మరి కొంత మంది మంత్రులు అనుకుంటున్నారు.

నిత్యభారతం

సింగారాల సితారలు
సినీ మాయా మరలు
సివిఎంకీ దేరాయి
సిత్రాలు చేస్తున్నాయి!
మిథున్ చక్రవర్తి
మిడిమిడి నటనామూర్తి
రాజకీయాల్లోకి దిగుతారట
రాచ పీట కావాలట!
జోతిబసే అడిగారట
జోర్దారుగా వచ్చేస్తారట
సిద్ధాంతాలు గాలికి
సిగ్గులు ఒగ్గులు మనకి!

—శ్రీరమేశ

నా ఆకర్షణవల్లనే పార్టీ నిలబడింది

రెండుదఫాలు మించి ఎవరూ పదవిలో ఉండరాదు

(ప్రకాశరావు)
శాతవాహనపురం,
(విజయవాడ), మే 26 :

ఏ వ్యక్తిమైనా రెండు తరవలకు మించి పదవుల్లో వుండరాదన్న విధాన నిర్ణయాన్ని తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు ప్రకటించారు.

మహానాడులో భాగంగా గురువారం ఉదయం జరిగిన విషయ నిర్ణాయక సంఘప్రత్యేక సమావేశానికి అధ్యక్షత వహిస్తూ యీ "పదవుల్లోనే వుండాలనుకుంటే తెలుగుదేశం పార్టీ నిలవదు" అయన అన్నారు.

నాయకత్వంలో మార్పు రాకపోవటం ఒకసారి అధ్యక్షుడు, కార్యదర్శి, మంత్రి అయినవారు హాలే ఎల్లకాలం కొనసాగడం వల్ల యితరపార్టీలు ద్రవిడప్రెస్టేపోయాయని అంటూ అమెరికా అధ్యక్ష పదవి మూడుకాలం రెండుతరవలకు మించి ఎవరూ వుండరాదని అయన స్పష్టంచేశారు.

తన ఆకర్షణశక్తి వల్లనే పార్టీ నిలబడివుందని, పార్టీలో ఎంతకాలం వుంటానో తెలియదని యువకులు, కొత్త రక్తం పార్టీలోకి రావాలని అయన అన్నారు.

తనకంటే సమర్థుడైన వ్యక్తిని ఎంపికచేసుకోగలిగితే అప్పుడే ఉద్యక్ష పదవినుంచితప్పుకుంటానని శ్రీరామారావు అయన అన్నారు. యీ మాటలుఅనగానే "వద్దేవద్దు-వద్దేవద్దు" అనికమిటీ సభ్యులు కేకలు వేశారు.

అయిదేళ్ళలో పార్టీ విజయాలు, వైఫల్యాలను గురించి సరిగా 60నిముషాల సేపు సాగిన తన ఉపన్యాసంలో సమీక్షిస్తూ అధ్యక్షుడిగా, మనిషిగా, అవేశంగల వ్యక్తిగా కొన్ని తప్పులు చేశానని, అది బయటకు చెప్పరాదనీ, తనలోనే వుండిపోవాలని శ్రీరామారావు అన్నారు.

ఎన్నికల సంస్కరణలను ప్రవేశపెట్టానని, అన్ని పార్టీలలో సంప్రదింపులు జరిపానని, అయితే సెలక్ట్ కమిటీకి పంపటం పొరపాటు అయినదని అంటూ వాదనలు అమలు చేయలేకపోయినందుకు క్షమాపణ కోరుతున్నానని అయన అన్నారు.

(మిగతా 8 వ పేజీలో)



మహానాడులో అల్లుళ్ళ సామరస్యం

విషంతాగి వ్యక్తి మృతి

దర్శవరం, మే 26:

మందిగుళ్ళ మండలం పరిధిలోని పాపాశాళపల్లెలోనిముంగావకొడానెనాయక్ అనే వ్యక్తి విషంత్రాగి మరణించినట్లు పోలీసువర్గాల ద్వారా తెలిసింది. పాడ రాళ్ళపల్లిలోని కొండగుహలోనికి ఈ వ్యక్తి వెళ్ళి సారాప్యాకెట్లో విషం కలుపుకొని త్రాగి మరణించినట్లు తెలుస్తున్నది. కేసునమోదుచేసుకొని పాము దుర్తి ఎస్.ఐ. శ్రీ రాజేంద్ర దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుద్దీకరణ ప్రారంభం

దర్శవరం మండలంలో తారకరామా పురంనందు మంత్రి శ్రీకె.రామచంద్ర రాజు విద్యుద్దీకరణ ప్రారంభంగావించి నుమారు 30 వీధి దీపాలను వెలిగిం చారు. ఈ విద్యుద్దీకరణకు మునిసి పాలిటీ ఒకలక్ష 5వేలరూపాయలు చెల్లిం చినట్లు మున్సిపల్ చైర్మన్ శ్రీ జి. పార్థ సారది తెలిపారు.

బియ్యం ఉత్పత్తిపెంచే టాస్క్‌ఫోర్స్ వ్యూహం

హైదరాబాద్, మే 26:

1990నాటికి 7కోట్ల 20 లక్షల టన్నుల బియ్యం ఉత్పత్తి లక్ష్యం సాధించడానికి కేంద్ర ప్రభుత్వ స్పెషల్ టాస్క్‌ఫోర్స్ వ్యూహాన్ పథకం రూపొందించింది. ప్రధాన ఆహార పంటల ఉత్పత్తి పెంచే స్వల్ప కాల వ్యూహం రూపొందించడానికి ప్రధాని శ్రీరాజీవ్‌గాంధి ఈ ఏడాది జనవరిలో ఈ టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేశారు. ఈ వ్యూహం అమలుకు మొత్తం13 రాష్ట్రాలలోని 106జిల్లాలను టాస్క్ ఫోర్స్ గుర్తించింది.

బియ్యం ఉత్పత్తి పెంచే స్వల్ప కాల వ్యూహంకింద అధికదిగుబడినిచ్చే వరి సాగు విస్తీర్ణం పెంచడం, కలుపు మొక్కలు, తెగుళ్ళ నివారణ, భూగర్భ జలవనరులను పూర్తిస్థాయిలో వినియో గించుకోవడం, స్వల్ప, దీర్ఘకాల మధ్యతరహా సౌకర్యాలు విస్తరించడం వంటి చర్యలున్నాయి. ప్రస్తుతం ఉత్పత్తి అవుతున్న 6కోట్ల 40లక్షల టన్నుల బియ్యంలో 75శాతం సాగుమాత్రమున్న ప్రాంతాలనుంచే ఉత్పత్తి అవుతున్నట్లు స్థానిక బియ్యం పరిశోధన వివరాల ప్రాదేశిక డైరెక్టర్ డాక్టర్ ఆ.ఎ.సిద్దికి తెలియజేశారు. అయితే అధిక దిగుబడి నిచ్చే రకాల సాగు సామర్థ్యంలో సగం మాత్రమే ప్రస్తుతం వినియో గించుకుంటున్నట్లు ఆయన చెప్పారు. సకాలంలో వర్షాలు కురవక పోవడం, అనావృష్టి వంటి ఇబ్బందులెన్ని ఎదురైనా గత రెండు దశాబ్దాలలో ఆహార ధాన్యాల ఉత్పత్తిలో దేశం స్వావలంబన సాధించినట్లు ఆయన పేర్కొన్నారు. అయితే 1985-86లో 15 కోట్ల టన్నుల మేరకు జరిగిన ధాన్యం ఉత్పత్తిని ప్రణాళికాంతానికి మరో రెండుసార్ల కోట్ల టన్నుల మేర పెంచడం పెద్ద సవాలు అని ఆయన అన్నారు.

ధాన్య లక్ష్య పరిపూర్తికి టాస్క్ ఫోర్స్ ఎంచుకున్న 13 రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్, యు.పి., బెంగాల్, కర్నాటక, మహారాష్ట్ర, పంజాబ్ వంటివి ఉన్నాయి. 1966నుంచి77వరకు టన్నుల ధాన్యం పండించిన ఆంధ్రప్రదేశ్ దేశంలో బియ్యం అత్యధిక స్థాయిలో పండించే రెండో రాష్ట్రమనీ, ఉత్పత్తిని అధికం చేసే కార్యక్రమానికి ఈ రాష్ట్రం నుంచి 8, జిల్లాలను ఎంపిక చేశామనీ సిద్దికి తెలిపారు. ఈ జిల్లాలు రాష్ట్రం లోని మూడు ప్రాంతాలైన కోస్తా,తెలంగాణా, రాయలసీమకు చెంది నవి. వరి సాగు విస్తీర్ణంలో 49శాతం (కోటి 80 లక్షల హెక్టార్లు) ఈజిల్లా లలో విస్తరించి ఉంది. కడపిన కొద్ది పిల్లలో సాధించిన ఉత్పత్తి నరసని అట్టహాస్తే లక్ష్యం చేరుటలోనే ఉన్నట్లు కనిపిస్తున్నదని డాక్టర్ సిద్దికి చెప్పారు. 1985-86లో దేశం రికార్డు స్థాయిలో ఇంచుమించు 6 కోట్ల 42లక్షల టన్నుల బియ్యంపండించింది. అంతకు త్రికం సంవత్సరంలో పోలిస్తే ఈ ఉత్పత్తి 58 లక్షం టన్నులు ఎక్కువే.

మహానాడు హుండీలో అంతుబట్టని రహస్యం

(కె. ఎస్. ప్రభాకరరావు)

కాకినాడపురం (విజయవాడ), మే 26:

తెలుగుదేశం పార్టీ మహానాడు సమా వేశం సందర్భంగా కాకినాడపురం ప్రాంగణంలో పార్టీ నిధికి ఏర్పాటు చేసిన "హుండీ"లలోకి నిధులు లక్ష లాది రూపాయలు ఏ విధంగా చేరు తున్నాయో అంతుబట్టని రహస్యంగా కని పిస్తున్నది.

ఈహుండీలలో ప్రజలనుంచి వస్తు న్నాయని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావుతో సహా తెలుగుదేశం పార్టీ నాయకులు వివరాలు యిస్తునప్పటికి రోజుకు 5 నుంచి 7 లక్షల రూపా యల వరకు నిధులు హుండీల ద్వారా రావడంమాత్రమే అందరిని ఆశ్చర్యంలో ముంచెత్తున్నది

ప్రతిరోజు మహానాడు ప్రాంగణం లోకి 40 నుంచి 50వేల వరకు వస్తున్నారు. ఈ ప్రాంగణంలో 5 చోట్ల మాత్రమే హుండీలు ఏర్పాటు చేశారు. ఈ హుండీల సైజుకూడా చాలా చిన్నవి. వీటిపద్ద 'రాక్షదంపు'ను కాపలాపెట్టారు. దీనిలో ఒక హుండి ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామా రావుకు నిర్మించిన శాంతి కుటీరంలో వుంది.

ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామా రావు శాంతి కుటీరంలోగల హుండీలో లక్షం మేరకు నిధులు చేరుతున్నాయి. ముఖ్యమంత్రి కుటీరంలో సామాన్య ప్రజానీకం ప్రవేశించడం దుర్లభం, అసాధ్యం. పటిష్టమయిన పోలీసు భద్రతను ముఖ్యమంత్రి కుటీరం చుట్టును ప్రవేశం ముందుకొంతదూరం వరకు మెటల్ డిటెక్టర్లతో సెక్యూరిటీ సిబ్బంది వుండటంవల్ల దుర్బేధ్యమయిన ఈ కుటీరంలోకి ఎవరు ప్రవేశించా లన్నా కష్టం.

ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి.రామారావు తన కుటీరంలో పత్రికావిలేఖరులు ప్రవేశించినప్పుడు కూడా భద్రతా సిబ్బంది ప్రశ్నలకు సమాధానం చెప్పి లోపలకు ప్రవేశించవలసిన పరిస్థితు లలో ముఖ్యమంత్రి కుటీరంహుండీలలో కనకవర్షం కురవటం మాత్రం అందరిని ఆశ్చర్యచకితులను చేస్తున్నది.

ప్రాంగణంలో బయటపెట్టిన హుం డీలో కూడా జనపందోహం అంతగా డబ్బులు వేసినట్లుకనిపించటంలేదు. ఎవరు వెసినాచిల్లర పైసలు రూపాయి రెండు, అయిదు రూపాయల నోట్లు మాత్రమే వేయటం కనిపిస్తున్నాయి.

ఇకపోతే హుండీలలో కనూవైన నిధులను లెక్కించే సమయంలో పార్టీ ఆర్థిక సంరంసభ్యులూ ఆగ్రనాయకులు మాత్రమే ఉంటున్నారని అంటున్నారు. హుండీలో వచ్చిన డబ్బును లెక్కించే టప్పుడు తాము హాజరౌతామని బుధవారం నాడు విలేఖరులు అడుగగా మాదవద్దని ముఖ్యమంత్రి జవాబిచ్చారు. అయితే యిప్పటివరకూ విలేఖరులకూ అలాంటి అవకాశం లభించలేదు.

7రోజుల భారీఎత్తున మహానాడు నిర్వహించడమంటే మాటలా అనివాడు ప్రశ్నిస్తున్నారు. ముఖ్యమంత్రిని అయిన నివసిస్తున్న శాంతి కుటీరంలో కలిసిన కాంట్రాక్టర్లు, ప్రభుత్వంద్వారా ప్రయో జనంపొందిన యితర వర్గాలవారు లక్ష లాది రూపాయలను పార్టీ నిధులుగా యిస్తున్నారని చెప్పుకుంటున్నారు.

ఈవర్గాలద్వారా పార్టీ నిధులు సమ కూర్చడానికి తెలుగుదేశం అగ్రనాయ కులందరూ ప్రయత్నపడుతున్నారని వీరు అంటున్నారు.

గత మూడు రోజుల్లో హుండీల ద్వారా రు. 18 లక్షలు వసూల యినట్లు, మహానాడుకు ముందుగానే పార్టీ నిధుల వసూళ్ళు ప్రారంభ మయ్యాయని పార్టీ వర్గాలు చెప్పి రిందాయి.

ప్రాంగణంలో నెలకొల్పిన హుండీ లలో రోజుకు లక్షరూపాయలకన్న ఎక్కువ పడే అవకాశంలేదు.

హుండీలో నిధుల పేరిట కాంట్రాక్టర్లు, వాణిజ్య వర్గాల వారు రోజూ లక్షలాది రూపాయలను ముఖ్యమంత్రి కుటీరానికి వచ్చి పార్టీ నిధికి ఉదారంగా విరాళం యిస్తున్నా రని కొందరు అంటున్నారు.

రామదండు కాపలాతో నిర్వహి స్తున్న హుండీలను ఉదయం నుంచీ రాత్రివరకూ చేరేలోపుకు తరలించలేదు. ఒకవేళ మధ్యలో తరలించి డబ్బును లెక్కించిన తర్వాత మళ్ళీయథాస్థానంలో ఈ హుండీలను పెట్టివుంటే నిధులలో హుండీలు మిందటంవల్ల తరలించిన నిధులను తీసి మళ్ళీ తీసుకువస్తామని చెప్పటానికి అవకాశముండేది. అయితే అవిధంగా జరుగకపోవడం వల్ల హుండీలో ఇంతడబ్బు ఎలా చేరుతున్న దని పలువురు శంకిస్తున్నారు.

అలహాబాద్‌లో మరో అయిదుగురు "గుండాలు"

అలహాబాద్, మే 26:

అలహాబాద్ ఉప ఎన్నిక బరి నుండి మరో అయిదుగురు విరమించు కోవటంతో 81మంది రంగంలో మిగి లాడు.

ఉప సంహరించుకున్న అయిదుగురు లో యిద్దరు బహుజన సమాజ్ పార్టీ సభ్యులున్నారు. మొత్తం 95 మంది నామినేషన్లు దాఖలు చేయగా 8 మంది నామినేషన్లు తిరస్కరించారు. మంగళ వారం ఒకరు బుధవారం అయిదుగురు ఉపసంహరించుకున్నారు. మిగిలినవారిలో శ్రీ కుసీల్‌శాస్త్రి(కాంగ్రెస్) శ్రీ వి.పి. సింగ్(జనమోర్చా) శ్రీ కన్షీరామ్(బహు జన్ సమాజ్ పార్టీ) ప్రముఖులు.

రెండేళ్లబాలుని బలి చేసిన కన్నతండ్రి

లక్ష్మీపూర్‌పేట, మే 26

తరతరాలుగా సాగివస్తున్న మూఢ నమ్మకాలకు రెండేళ్ళబాలుడు తన కన్న తండ్రి చేతిలోనే బలైపోయాడు.

ఖాన్‌పూర్ గెడ్డా గ్రామం లో శనివారంతెల్లవారక ముందు ఒకతండ్రి తన రెండేళ్ల కుమారుని తలనరికి బలి యిచ్చాడు. తర్వాత గ్రామస్తులుఆలయ నిర్మాణ ప్రక్రియలు జరిపారు. ఈ విషయం తెలిసిన పోలీసులు "హుటా హుటి"న వచ్చి గ్రామస్తులను అరెస్టు చేశారట!

హెల్సింకిలో రీగన్

హెల్సింకి, మే 26:

మా స్కో లో రష్యా నేత శ్రీగోర్బచేవ్‌తో సమావేశానికి ఒకటు దేశ అమెరికా అధ్యక్షుడు శ్రీ రీగన్ ఫిన్లాండ్ రాజధాని హెల్సింకిలో పర్యటి చేశాడు

ఈనెల 29, జూన్2లో జరుగ నున్న సమావేశానికి అయన యిక్కడ సన్నద్ధం అవుతున్నాడు. శ్రీ రీగన్ దంపతులకు విడా నా ప్రయాణంలో ఫిన్లాండ్ అధ్యక్షుడు శ్రీ మౌనోకోవిస్తా స్వాగతం పలికాడు. తరువాత శ్రీరీగన్ శ్రీమతినాన్సీతో, కలసి హెల్సింకి పశ్చి మంలోని ప్రభుత్వ అతిథి గృహానికి తరలి వెళ్లారు.

తాష్కెంట్‌కు భగత్, రామానందసాగర్

తాష్కెంట్, మే26:

తాష్కెంట్ నందనిత్రోత్సవానికి భారత సమాచార, ప్రసారశాఖ మంత్రి శ్రీహెచ్.కె.ఎల్. భగత్ నేతృత్వంలో భారత ప్రతినిధి బృందం వెళ్ళింది.

ఈ బృందంలో టి.వి. 'రామాయణ్' దర్శక నిర్మాత శ్రీ రామానందసాగర్, జాతీయ చలనచిత్రాభివృద్ధి సంస్థ అధ్యక్షుడు శ్రీ బి.కె కరంజియా కూడా వున్నారు.

సమీక్షా సంఘంలో కొండాలక్ష్మణ్ బాపూజీ

హైదరాబాద్, మే 26:

కేంద్ర జనాభా శాఖ 1985 వస్తు విధానం అమలుతీరు సమీక్ష సంఘం సభ్యుడుగా శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీని నియమించింది. ఈ విధా నంపై విమర్శలు రేగినందున యీ సంఘాన్ని ఏర్పాటు చేయబలని భావిం దని బాపూజీ విలేఖరులకు తెలిపారు. చేనేత వస్త్ర పరిశ్రమ గత మూడేండ్లుగా దెబ్బతింటూ వచ్చిందన్న విషయాన్ని చెప్పారు.

గోల్కొండ హోటల్‌లో శ్రీధి.వెంకటేశం 'అప్కో' ఎన్నికలుతక్షణం 23జిల్లాల లోనూ జరపాలని కోరారు. జనతా పార్టీ సమావేశంలో తనిన చేసినట్లు సరిగా అమలు జరపాలని మాలించారు.

స్వర్ణకారుల సమైక్యత

గుత్తి, మే 26:

దొంగ బంగారం కొన్న ఆరోపణపై పేద స్వర్ణకారులను పోలీసులు వేధించి రికవరీ పేరట వారివద్ద నుంచి బంగా రాన్ని, డబ్బును వసూలు చేయటాన్ని ఇకపై సహించేది లేదని గుత్తి పట్టణ స్వర్ణకారుల సంఘం అధ్యక్షుడు శ్రీకె. నీ. మాలు సాహెబ్ హెచ్చరించారు. అనంతపురం డివిజనల్ పంచాయతీ అధీనంగా వుండి ఇటీవల పదవీ విరమణ గావించిన శ్రీ కె. ప్రభాకర్ రెడ్డిని, తమ సంస్థ గౌరవాధ్యక్షులుగా ఎన్నుకొని, ఆయనకు సన్మానం చేసిన సందర్భంలో శ్రీ మాలు సాహెబ్ ప్రసంగిస్తూ, ఇటీవల గుత్తి, గుంతకల్లు పట్టణాలకు చెందిన స్వర్ణకారులను పోలీ సులు తీసుకవెళ్ళి దొంగసొత్తుకొన్నారని వేధించడం జరిగిందని, గుత్తి స్వర్ణకా రులు ఈ విషయంపై కోర్టును వెళ్ళి కోర్టు ద్వారా బయటపడగా గుంతకల్లు స్వర్ణకారుడు తన భార్యమెడలోని తాళి బొట్టును అమ్మివారికిసమర్పించిబయటికి వచ్చాడని, గతంలో కూడ ఎంత మంది స్వర్ణకారులు పోలీసుల చేత దెబ్బలుతిని డబ్బును పోగొట్టుకొన్నారని స్వర్ణకారు లను ఒక సంఘముగా చేయండని పోలీసులు అడిగి అటగా పాడిందే పాటగా కొనసాగించని ఇప్పుడు రాజు నమైక్యమైసంఘాన్నిస్థాపించుకొన్నాము. ఇకపై స్వర్ణకారులపై పోలీసులు జులుం చూపనివ్వమని హెచ్చరించారు. గుత్తి స్వర్ణకారుల సంఘానికి శ్రీ కె.ప్రభాక రెడ్డి గౌరవ అధ్యక్షులుగా శ్రీ కె. నీ. మాలుసాహెబ్ అధ్యక్షులుగా శ్రీ ఆర్. రామమూర్తి ఉపాధ్యక్షులుగ శ్రీవల్లయ్య కార్యదర్శిగా శ్రీ టి. ఆనందు కోశాధికారిగా ఎన్నిక అయినారు.

విజృంభిస్తున్న నక్సలైట్లు

కరీంనగర్, మే 26:

ఇటీవల జరిగిన ఎన్‌కౌంటర్‌లో నక్సలైటు నాయకులు దగ్గరాజు లింగు మేకలవర్సయ్య మృతితో శివపెత్తిన నక్సలైట్లు ఉత్తర తెలంగాణా జిల్లాల్లో పాగిస్తున్న విధ్వంసకాండ రోజురోజుకు పెరిగిపోతున్నది.

నక్సలైట్లు గత 15రోజులుగా పాగి స్తున్న విధ్వంసకాండలో ఉత్తర తెలం గాణాలో దాదాపు 15 వరకు ఆర్టీసి బస్సులు, మూడు ప్రయివేటు నాటుసు ప్రభుత్వ వాహనాలు, నాలుగు ప్రభుత్వ కార్యాలయాలు, ఒక మైక్రోవేవ్ స్టేషన్‌ను దాదాపు వంద వరకు భవనాలు కళ్ళాలను రెండు కల్లు డిపోలను దగ్ధం చేయగా, రెండురైల్వే స్టేషన్లపై దాడిచేసి తీవ్రంగా రైల్వే అస్తులను నష్టపరిచారు. నిజామాబాద్, ఎస్.పి.పై ఎదురు కాల్పులు కూడా జరపడములో నక్సలైట్ల ప్రతీకార కాల్పులు ఎలా ప్రజ్వరిల్లుతున్నాయో తెలుస్తున్నది.

ఉత్తర తెలంగాణాలోని అనేక బస్ డిపోలనుండి గ్రామాలకు నడిచే బస్సు సౌకర్యాలను రద్దు చేయడంచే రాష్ట్ర రోడ్డు రవాణాసంస్థ ఎన్నోలక్షల రూపా యలను నష్టపోతున్నది. నక్సలైట్ల ప్రభావం తీవ్రంగా వున్న ప్రాంతాల లోనినడిపోలో రోజువారీఆదాయంలో సగంపైగా తగ్గిపోయినట్లు తెలిసింది.

నక్సలైటు నాయకుల మృతికి నిర సనగా ఉగ్రవాదులు రగుల్కొంటూ వున్న ప్రతీకార జ్వాలలో ప్రజా అస్తులకన్నా ప్రభుత్వ ఆస్తులు అహుతి అవుతున్నాయి. నక్సలైట్లు పాగిస్తున్న విధ్వంస కాండను విరోధించేందుకు ఒక వైపు పోలీసులు ఎన్నో చర్యలు తీసుకుంటున్నప్పటికి, హఠాత్తుగా విజృంభిస్తున్న నక్సలైట్ల చర్యలను అరువు చేయలేకపోతున్నారు.

రోజురోజుకు పెరుగుతున్న నక్స లైట్ల విధ్వంసకాండను అదుపు చేయ లేక పోలీసులు సతమత మవుతుంటే ప్రజలు తీవ్ర భయాందోళనకు గురి అవుతున్నారు.

ఎన్‌కౌంటర్‌లో మరో నక్సలైటు మృతి

కరీంనగర్‌జిల్లా కోడిట్ల మండలం లోని యూసుఫనగర్ గ్రామ శివారులో బుధవారం సాయంత్రం జరిగిన పోలీసుల ఎదురు కాల్పుల్లో నక్సల్యా అలియాస్ మల్లేష (25) అనే తీవ్ర వాది మరణించాడు.

యూసుఫనగర్ గ్రామ శివార్లలో నక్సలైట్లు సంచరిస్తున్నారని సమా చారం అందరంతో కోడిట్ల, జగిత్యా ల్‌కు చెందిన పోలీసులు రెండు బృందాలుగా బయలుదేరి వెళ్ళారు. ఆ గ్రామ శివారులో ఆయుధధారులైన ముగ్గురు తీవ్రవాదులు కన్పించడంతో వారిని మొదట లొంగి పొమ్మని పోలీసులు హెచ్చరించినప్పటికి అతీవ్ర వాదులు పోలీసులపై కాల్పులు జరి పారు. ప్రతిగా పోలీసులు జరిపిన కాల్పుల్లో నక్సల్యా అలియాస్ మల్లేష అనేతీవ్రవాది అక్కడికక్కడే మృతి చెందగా మరో ఇద్దరూ తీవ్రవాదులు సమీపంలో గల అడవుల్లోకి పారిపోయా రని పోలీసు ఉన్నతాధికారి ఒకరు తెలియజేశారు. ఈ సంఘటనలో పోలీసులు ఎవరూ గాయపడలేదని తెలిసింది.

కరీంనగర్‌లో "ఫ్రీడం పార్టీ రన్ 88"

కరీంనగర్ జిల్లా స్పోర్ట్స్ అథారిటి "ఫ్రీడం పార్టీ రన్ 88"ను ఈనెల 29వ తేదీన నిర్వహించనున్నట్లు స్పోర్ట్స్ అథారిటీ అసిస్టెంట్ సెక్రటరీ శ్రీ జె.సారయ్య తెలియజేశారు.

"కలెక్టరు కాంప్లెక్స్ సమీపంలో గల స్టేడియం గ్రౌండ్స్ నుంచి ఉదయం అరు గంటలకు ఈపరుగు ప్రారంభ మవుతుందని ఇందులో పాల్గొనుటకు ఉత్సహంగల అధికారులు, అనధి కారులు యువతీయువకులు జిల్లాకలెక్టరు కార్యాలయంలోని స్పోర్ట్స్ అథారిటీలో నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు.

స్పెషల్ యాత్రా బస్సుల ప్రమాదం

దర్శవరం, మే 26:

దర్శవరం నుండి మైసూరు బయలు దేరి, తిరిగి మైసూర్ నుండి కర్నాటక లోని బుంకూడు స్థలంలో ప్రయాణి స్తున్న యాత్రాస్పెషల్‌బస్ గత సోమ వారం 9వతేదీ ఉదయం 9-30 గంట లకు ప్రమాదమునకు లోనయింది. ఈ ప్రమాదంలో దర్శవరంనకు చెందిన నల్లపేట సాయిసుందర్ (15) ఇంటర్ విద్యార్థి. కలవల దామోదర (19). వజ్జల పంపయ్య (60)లకు గాయాలు తగిలాయి. బుంకూర్ ప్రభుత్వ ఆస్ప త్రిలో వారిని చికిత్సకై చేర్పించారు.

స్థానిక కిరాణా హోల్‌సేల్ మరియు రిటైల్ మర్చంట్స్ అసోసియేషన్ ఏర్పాటుచేసిన రెండు బస్‌లలో ఒకటి ముందుగారాగా రెండవబస్ ఒక లారీని ఢీకొనడంవల్ల ఈ ప్రమాదం జరిగిందని ప్రయాణికులు చెప్పారు.

నక్సలైట్ల చేతిలో రివాల్వర్ల ఫాక్టరీ?

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 26:

సాంకేతిక పరంగా అధునాతన మైన 'ఎం.ఎస్-4' రకం రైఫిళ్ళను రివాల్వర్లను తయారు చేసే ఒక ఫ్యాక్టరిని పీపుల్స్‌వార్ గ్రూప్ నక్స లైట్లు నెలకొల్పినట్లు తెలిసింది. ఈ మధ్య పోలీసులు ఒక కొరియర్‌ను అరెస్టు చేసినప్పుడు అతని వద్ద దొరికిన రహస్య లేఖల వల్ల ఈ విషయం వెల్లడయింది.

కొరియర్ వద్ద దొరికిన ఆరహస్య లేఖలోని ఏడవపేజీలో ఒకచోట 'డి.టి. ఎల్.ఎస్.ఎస్.టి.ఎల్.ఎస్ అ పు చే వే 877రైఫిళ్ళు అంటే 306రైఫిళ్ళ విషయం మాట్లాడండి, అని దొరకం టే కొద్ది రోజుల తర్వాత చూద్దాం. అలాగే అతనితో సంబంధం తెగి పోకుండా తక్కువ డి.టి.ఎస్.టిలు నెలకు ఐదారు చొప్పున కీద్దాం. మన ఉత్పత్తి మొదలవుతుంది కదా. ప్రతి డివిజన్‌కు ఏదు లేదా ఎనిమిది "ఎం.ఎస్-4" రకం ఆయుధాలు వస్తాయి, అని వుంది.

ఈ లేఖలోని అంశాల వల్ల నక్సలైట్లు ఒక ఆయుధాల ఫ్యాక్టరీని నెలకొల్పినట్లు పోలీసులు గట్టిగా నమ్ము తున్నారు. కాగా ఒడిశా, పోలాపూర్ లలో ఎలాంటి ఆయుధాల ఫ్యాక్టరిని నెలకొల్పేయోచననక్సలైట్లకు వున్నదనే విషయం మరో కొరియర్‌ను ఇంటరా గేట్ చేసినప్పుడు వెల్లడయిందని పోలీసు వర్గాలు పేర్కొంటున్నాయి.

పీపుల్స్‌వార్ నక్సలైట్లకు పాట్నా, కలకత్తా నగరాల నుంచి చట్టవిరుద్ధంగా ఆయుధాలు అందుతున్నాయనీ, ప్రస్తు తం నక్సలైట్ల వద్ద నిముషానికి 30 రౌండ్లు కాల్చే సామర్థంగల రైఫిళ్ళ వున్నాయని తెలిసింది. ఇది ఇలా వుండగా "ఎ.కె80-47" లాటి మైనాతయారీ రైఫిళ్ళు కూడ వారి చేతికి చిక్కితే పరిస్థితి మరింత తీవ్రంగా వుంటుందేమో నని పోలీసులు ఆందోళన పడు తున్నారు. కాగా ఒడ్డారి, పోలాపూర్ ఉత్తరప్రదేశ్, అమృతసర్ నుంచి కూడ నక్సలైట్లు ఆయుధాలు మందు గుండు సామగ్రి సేకరిస్తున్నారని తెలి సింది.

ఇప్పటి వరకు పోలీసుల నుంచి సుమారు 42 రైఫిళ్ళను నక్సలైట్లు గుంజుకున్నారని తెలిసింది.

సాంఘిక సంక్షేమ శాఖ 4వతరగతి ఉద్యోగుల సంఘం

ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ బి.సి., ఎస్.టి. 4వతరగతి ఉద్యోగుల సంఘం అనంతపురం శాఖ కార్యవర్గం

అధ్యక్షుడు : ఎం. వెంకట్రామయ్య, ఉపాధ్యక్షుడు : ఆర్. నాగన్న, కార్యదర్శి ఎం.శుక్యాలప్ప, సంయుక్త కార్యదర్శి: కె.కోటయ్య, కోశాధికారి : ఎర్రముకరుంటి.

మందులదుకాణాలు బంద్

కరీంనగర్, మే 26:

అఖిల భారతీయ మందుల వర్తకుల సంస్థ పిలుపుమేరకు బుధవారం రోజున జిల్లాలోని అన్నిమందులుషాపులుబంద్ చేశారు. 30 శాతం నుండి 300శాతం పైగా మందుల ధరలను పెంచినందుకు రిజిష్టర్డు ఫార్మాసిస్టుల సమస్యలు పరి ష్కరించనందుకు నిరసనగా ఎ.ఐ.పి. సి.సి.డి బుధవారం రోజున దేశ వ్యాప్తంగా మందుల దుకాణాలుబంద్‌కు పిలుపునిచ్చింది.

ఈ బంద్ పిలుపువల్ల కరీంనగర్ జిల్లాలోని దాదాపు 600 మందుల దుకాణాలు బంద్ చేశామని, ఈ సందర్భంగా ప్రజలకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నామని సమస్యల పరిష్కారానికి చేరాకమార్గం లేకుండాపోయిన కారణంగానే బంద్ చేయవలసివచ్చిందని జిల్లా కెమిస్ట్, డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ప్రతినిధి తెలి పారు.

బంద్ పాటించిన మందుల దుకా ణాల యజమానులు తమ భవిష్యత్తు కార్యాచరణ గురించి స్థానిక ముస్సి పల్ గెస్ట్‌హౌస్‌లో చర్చించుకున్నారు.

బస్సు, లారీ దోపిడి

అర్మకూరు, మే26:

కర్నూలు, గుంటూరు రహదారిలో అర్మకూరు, దోర్నాల మధ్య పెద్ద మంతనాల చెంచుగూడెం సమీపంలో కొండదు దుండగుల్లు మేకులు పాతి అ దారిలో వెళుతున్న ఒక ఆర్టీసి బస్సు ఒక లారీ టైర్లు పంక్చరై నిల బడి పోగా ప్రయాణికులను దోపిడీచే పారిపోయారు. ఈ సంఘటన ఈనెల 19వ తేది రాత్రి జరిగింది.

ఏలూరు నుండి అదోని వెళుతున్న ఆర్టీసి బస్సు ప్రయాణికుల నుండి రు. 1140 నగదు బట్టలు దోచుకొని పోయారు. దోర్నాల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వైష్ణోదేవి యాత్రికుల సంఖ్య పెరుగుదల

జమ్ము, మే 26:

వైష్ణోదేవిని దర్శించడానికి జనం తండోపతండాలుగా వస్తున్నారు. కాట్రా నుండి రోజూ 8వేల దాకా వైష్ణోదేవి సమీపం దర్శనార్థం ప్రయాణం చేస్తు న్నారు. ఈనెల మొదటి మూడువారాల్లో 1.53లక్షలు, జనవరి నుంచి ఇప్పటి దాకా 6.82లక్షలు అమ్మవారిని దర్శిం చారు. గతఏడాది మేలో వచ్చిన యాత్రికుల సంఖ్య 5.40 లక్షలు మాత్రమే. యాత్రికులు కాట్రా నుండి అలయానికి చేరుకునేవరకు రక్షణకల్పించి అన్నివిధాల సహాయపడుతున్నారు.

కుటీరపరిశ్రమల ద్వారా నిరుద్యోగ నిర్మూలన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, 26:

నిరుద్యోగం, పేదరికం నిర్మూ లనకు గ్రామీణ కుటీరపరిశ్రమల రంగానికి ఆర్థిక ప్రోత్సాహం ఇవ్వ వలసిన అవసరం ఉందని రాష్ట్ర పరి శ్రమల శాఖ కమీషనర్ శ్రీటి.గోపాల రావు చెప్పారు.

ఆర్థికంగా దేశం ప్రగతిపథంలో దానికి వీలుగా పుష్కలంగా ఉపాధి కల్పనకు అవకాశాలున్న ఈ రంగం అభివృద్ధికి ప్రణాళికాపేత్తలు ఎంతో ప్రాముఖ్యం ఇచ్చారని జాతీయ ఉత్పా దక మండల అధ్యక్షులు సగరంలో గురువారంనాడు ఏర్పాటైన గోష్ఠికి ప్రారంభోత్సవం చేస్తూ ఆయన తెలిపారు.

కుటీర పరిశ్రమల రంగాన్ని ప్రోత్స హించి వారి నైపుణ్యాన్ని పెంచడానికి అవసరమైన చర్యలనురాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్నదని ఆయన వివరించారు. చిన్నతరహా పరిశ్రమలు ఉత్పత్తులకు మార్కెట్‌లో గట్టి పోటీ ఉన్నందువల్ల వారి నైపుణ్యాన్ని పెంచడానికి వర్క్‌షాపు లు తీసుకోవాలని ఆయన చెప్పారు.

రాష్ట్రంలో 60 వేల గ్రామీణ పరి శ్రమలున్నాయని వివిధ కారణాల వల్ల వాటిలో 25 శాతం పరిశ్రమలు కాయిలా పడ్డాయని ఆయన తెలిపారు. అధ్యక్షతవహించిన జాతీయ ఉత్పాదక మండలి మార్కెటింగ్ డైరెక్టర్ శ్రీకె. జైన్-మాట్లాడుతూ దేశంలో నిరుద్యో గాన్ని నిర్మూలించడానికి చిన్నతరహా పరిశ్రమల రంగాన్ని ప్రోత్సహించడం తప్పని సరి అని పేర్కొన్నారు.

గ్రామీణ చేతివృత్తుల వారికి విద్య లేదని వారిని విద్యావంతులను చేసే వృత్తిలో నైపుణ్యతను పెంచాలని ఆయన అన్నారు.

మండలి డిప్యూటీ డైరెక్టర్ శ్రీ వై.ఆర్. ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.

నిరుద్యోగుల ధర్నా-సామూహిక నిరాహారదీక్ష

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 26:

రాష్ట్రప్రభుత్వంలోని వివిధ విభాగాల్లో వున్న 40వేల ఉద్యోగాల ఖాళీలను భర్తీచేయాలని కోరుతూ హైదరాబాద్ నగర నిరుద్యోగ యువకుల సంఘం కార్యకర్తలు శనివారం సచివాలయం ముందు సామూహిక నిరాహారదీక్ష,ధర్నా జరిపారు.

సంఘం అధ్యక్షుడు శ్రీఎస్. పాండు రంగారావు నాయకత్వంలో పెక్కుమంది నిరుద్యోగులు ఈ ధర్నా, నిరాహారదీక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు.

మందులదుకాణాలు బంద్

కరీంనగర్, మే 26:

అఖిల భారతీయ మందుల వర్తకుల సంస్థ పిలుపుమేరకు బుధవారం రోజున జిల్లాలోని అన్నిమందులుషాపులుబంద్ చేశారు. 30 శాతం నుండి 300శాతం పైగా మందుల ధరలను పెంచినందుకు రిజిష్టర్డు ఫార్మాసిస్టుల సమస్యలు పరి ష్కరించనందుకు నిరసనగా ఎ.ఐ.పి. సి.సి.డి బుధవారం రోజున దేశ వ్యాప్తంగా మందుల దుకాణాలుబంద్‌కు పిలుపునిచ్చింది.

ఈ బంద్ పిలుపువల్ల కరీంనగర్ జిల్లాలోని దాదాపు 600 మందుల దుకాణాలు బంద్ చేశామని, ఈ సందర్భంగా ప్రజలకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నామని సమస్యల పరిష్కారానికి చేరాకమార్గం లేకుండాపోయిన కారణంగానే బంద్ చేయవలసివచ్చిందని జిల్లా కెమిస్ట్, డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ప్రతినిధి తెలి పారు.

బంద్ పాటించిన మందుల దుకా ణాల యజమానులు తమ భవిష్యత్తు కార్యాచరణ గురించి స్థానిక ముస్సి పల్ గెస్ట్‌హౌ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
అటవీ శాఖ

మండలారణ్యాధికారివారి కార్యాలయము, కాకినాడ

లేఖ సంఖ్య : 1187/86యల్. తేది : 9-5-88.

బహిరంగ వేలము సహిత టెండరు ప్రకటన

కందుమూలపుగా యావన్మందికి తెలియజేయునదేమనగా 1988-89 సంవత్సరపు కాకినాడ అటవీ డివిజను పారారణ వేలము నియమనిబంధనలు మరియు, అందలి చెప్పులు, మాట్టులు మనుసరించి కాకినాడ రేంజి కంది కుప్ప, పిళ్ళరేవు సడుగుడు రోటలలో కాళీయముగా నేకరించిన సడుగుడు మోడు కొనుగోలు చేయుటకు, ఘనపు మీటరు ఒక్కింటికి రేటు పొందు పరచుటకు సీలుచేసిన టెండర్లు 29-5-88 మధ్యాహ్నం 5 గంటల వరకు ఈ క్రింది సంతక దాదునినే కోరబడుచున్నవి. మరియు అదే దినమగు 30-5-88 ఉదయం 11.00గంటలకు అటవీ డివిజను కార్యాలయము, మాధవనగర్, కాకినాడయందు ఈక్రింది సంతకదారునిచేగాని వారి అనుమతి పొందిన వారిచేగాని బహిరంగ వేలములో అన్నబడును. పాట అయిన వెంటనే పాటదార్లు, మరియు అందుకు హాజరైన టెండరుదార్లు సమక్షములో టెండర్లు తెరువబడును. వేములో కాని, టెండర్లలో కాని హెచ్చు రేటు కొనుగోలు దారునకు సడుగుడు పలసాయమునకు సంబంధించిన వివరములలో కూడిన సమాచారము, జప చేయవలసిన మొత్తము సొమ్ము మరియు షరతులు నిబంధనలు ఉన్న టెండరు పారము రూ.10.40పై వెల్లించి అటవీ క్షేత్రాధికారి, కాకినాడ వారి నుండి 29.5.88 మధ్యాహ్నం 3గంటల వరకు అపీసు పని వేళలలో పొందవచ్చును.

ఆసక్తి గల కొనుగోలుదార్లు సదరు పలసాయమును పాటకు 1 టెండరు పారము నింపుటకు ముందుగా స్వయముగా పనికి చేసు కొని పాటలో/టెండరులో పాల్గొనవలెను. పాట కడువాత ఎట్టి అక్షేపణలు అంగీకరించబడవు. పాటలో పాల్గొనువారు ముందుగా దరావస్తు సొమ్ము వెయ్యి రూపాయలు వెల్లించి పాటలో పాల్గొనవలెను. హెచ్చు పాటదారుడు పాటలో నార్జితమగు సొమ్ము, దరావస్తు సొమ్ము పోను మిగిలిన సొమ్ము వెంటనే వెల్లించవలెను. హెచ్చు పాటదారుడుకాని వారికి వారు కట్టిన దరావస్తు సొమ్ముపాట అయిన వెంటనే వాపసు చేయబడును.

సం/- డి.కె. పాండే
మండల అరణ్యాధికారి, కాకినాడ.

తెలుగు సమాచారం: Ro No. 971/Adl/c1/88

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
భూసేకరణ ప్రకటన
నమూనా 5-ఎ

మెమో నెం. 403/LAR (1)/88-1 తేది 24-3-1988

ఈక్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన సుమారు 8.13 ఎకరాలవిస్తీర్ణం మంగల భూమి ప్రకాశం కార్యములకు అంటే RSB of D/83 పరుకు శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కాల్వ త్రవ్వకము నిమిత్తం అవసరమైనందున భూసేకరణ చట్టములోని 3, 7 నిబంధనల క్రింద కలెక్టరు కర్తవ్యాలను నిర్వర్తించేందుకు ప్రత్యేక ఉపకలెక్టరు భూసేకరణ విభాగం, పెద్దపల్లి గారిని నియమిస్తూ ఆ భూమిని నేకరించే నిమిత్తం ఉద్దేశ్యం 'క్రింద చేయవలసినదిగా అదేశింపబడైనదని ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు ఆ చట్టములో 6వ విభాగము క్రింద ఇందు మూలముగా ప్రకటిస్తున్నారు. ఆ చట్టములోని 17వ సెక్షను (1) (2)వ ఉప విభాగం క్రింద ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు ఆ చట్టములోని 9వ విభాగపు (ఎ)వ ఉప విభాగములో తెలియచేసిన నోటీసును ప్రచురించిన తేదీ నుండి 15 రోజులు ముగిసిన మీదట/తరువాత ఆ భూమిని స్వాధీనపరచుకోవలసినదిగని కూడా ఆదేశిస్తున్నారు. ఆ భూమి ప్లానును ప్రత్యేక ఉప కలెక్టరు భూసేకరణ విభాగము పెద్దపల్లిగారి కార్యాలయములో ఉంచడమయింది. దానిని కార్యాలయపని వేళలలో ఏ సమయములోనైనను తనిఖీ చేసుకొనవచ్చును.

షెడ్యూలు

జిల్లా : కరీంనగరం మండలం : మందని గ్రామం : రచ్చపల్లి

సర్వే నెం.	బుషికి లేక తరి	విస్తీర్ణం	పట్టాదారు & అనుభవదారు	సాగుభూమి లేదా బంజరు భూమి
1	2	3	4	6
46	బుషికి పట్టా	1-00	ప. జగ్గాను జలపతిరావు ముస్కుల రంగారెడ్డి బ. జె. వెంకట సర్వింహారెడ్డి జె. వెంకట రమ్మారావు జె. ప్రకాశరావు శనిగరం మల్లయ్య ,, చిన్న మల్లయ్య ,, లింగయ్య ,, వెంకటయ్య ,, మల్లయ్య s/o పాయిలు ,, సుధాకర్ s/o నర్సయ్య ,, రాజపోచయ్య మిర్యాల శేషిదేవు	సాగు భూమి
47	,,	1-14	ప. చిద్రాల బుచ్చిరెడ్డి జనగాను జలపతిరావు బ. మిర్యాల శేషిదేవి జె. ప్రకాశరావు జె. నారాయణరావు జె. జలపతిరావు	,,
62	,,	1-33	ప. జె. జలపతిరావు బ. జనగాను జలపతిరావు గుర్రం రాజమల్లు s/o రాజలింగు ,, వెంకటి s/o మల్లయ్య మల్యాల రాజం కిక్కర్ల కిష్టయ్య పాదుల రాజం మల్లిరెడ్డి వెంకటిరెడ్డి శేషరాజం s/o మల్లయ్య	,,
65	,,	0-06	ప. జె. నారాయణరెడ్డి బ. వెంకట రమణారెడ్డి వెంకట సర్వింహారావు	,,
67	,,	3-14	ప. జనగాను నారాయణరావు	,,
75	,,	0-19	ప. జె. జలపతిరావు	,,
89	,,	0-09	ప. జె. నారాయణరావు	
	మొత్తం	8-13		

స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఎల్.ఎ. విభాగం ఎస్.ఆర్.ఎస్.పి. పెద్దపల్లి — స్పెషల్ కలెక్టర్, ఎస్.ఆర్.ఎస్.పి. పోచంపాడు — సెక్రటరీ టు గవర్నమెంటు బి. (పి.డబ్ల్యు) విభాగము ఎ.పి. హై.

తెలుగు సమాచారం : Ro. No. 19-328-1/KMR/Adl/C1/87

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao, at the Andhra Patrika Press, Hyderabad - 29. Hyderabad Acting Editor : C. V. Rajagopal Rao, Chief Editor : S. Radhakrishna.
Phones : 58892 68037

పీకింద్రాబాదులో జరిగిన అఖిలభారత రైల్వేల కమర్షియల్ సూపరింటెండెంట్ల సమావేశంలో రైల్వేబోర్డు రవాణా సభ్యులు శ్రీ రతన్ మాథూర్ (కుడినుంచి మూడవవారు) ప్రసంగిస్తున్న దృశ్యం. ద.మ. రైల్వే జి.ఎం. శ్రీ ఎం.ఎ. చెరియన్ వారి ఎడమపక్క ఉన్నారు.

టి.ఎన్.టి.యు.సి పై సి.పి.ఐ. నాయకుని ఆరోపణ

ఆదోని, మే 26 :

ఆదోని కొత్తపేటమిల్లు యందు జరిగిన ఎన్నికలలో టి.యన్.టి.యు.సి. గెలుపొందిన తర్వాత యన్.టి.సి.మిల్లు యందు కూడ ఆధిపత్యం సాధించుటకు టి.యన్.టి.యు.సి. కుతంత్రాలు పన్నడమేకాక, యన్.టి.సి. కార్మికులను బ్రలోభపెట్టి చేయడాన్ని న్యూ ఇండియా గాంధీకాలనీలో కార్మికులైన హుసేని, సెకన్న ఇండ్లలో బాంబులు పెట్టి పోలీసులకు పట్టి ఇవ్వాలని ప్రయత్నించినట్లు యన్.టి.సి. కార్మికులు జాగ్రత్తగుండి రాత్రి తప్పుడుతున్న 'పీతాంబర్'అనే వ్యక్తిని పట్టుకొని పోలీసులకు అప్పచెప్పినట్లు సి.పి.ఐ నాయకులు శ్రీ టి. బాలనాగన్న: శ్రీ కె. లక్ష్మిరెడ్డి తెలిపారు.

కార్మికులను భయభ్రాంతులుచేసి పార్టీని నాశనం చేయుటకు, సి.పి.ఐ. కార్యకర్తలను దెబ్బగొట్టడాన్కి టి.యన్.టి.యు.సి. కుట్రపన్నుతున్నట్లు వారన్నారు. హత్యారాజకీయాలతో యన్.టి.సి. మిల్లును స్వాధీనం చేసుకోవాలన్న ప్రయత్నాలను వారు ఖండించారు. ప్రజాస్వామ్యం అని వేదాలువల్లిస్తూ నీతిబాహ్యమైన పనులకు టి.యన్.టి.యు.సి. దిగడం హేయమైనదని వారన్నారు. సి.పి.ఐ. కార్యకర్తలను, యన్.టి.సి. మిల్లు కార్మికులకు రక్షణ కల్పించాలని ఆదోని పట్టణ సి.పి.ఐ కార్యదర్శి శ్రీ వి. బాలనాగన్న మండల కార్యదర్శి శ్రీ కె. లక్ష్మిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

ఆదోనిలో మేడే

ఆదోని, మే 26 :

మేడ్ సందర్భంగా సి.ఐ.టి.యు అధ్వర్యంలో మునిసిపల్ మైదానంలో సి.పి.ఐ (యం) బహిరంగ సభ జరిగింది. సి.ఐ.టి.యు పట్టణ అధ్యక్షులు శ్రీ విరుపన్న అధ్యక్షత వహిస్తూ చికాగో హత్యా ఉద్యమం తర్వాతనే ప్రపంచ కార్మికులలో ఐక్యత వృద్ధి పొందిందని, దీర్ఘకాలిక ప్రయత్న సాధనం కార్మిక శక్తియని, కార్మికుల ఐక్య పోరాటమే శరణ్యమని అన్నారు.

జిల్లా సెక్రటరీ శ్రీ నరసింహయ్య మాట్లాడుతూ చికాగో అమర వీరుల సంస్మరణయే మేడే పేరు కలదని, ప్రపంచదేశాలకు కార్మిక వర్గాల ప్రభుత్వం అవసరమని, అప్పుడే శ్రామికశక్తి దాగుపడుతుందని అన్నారు. నూతన విద్యావిధానం, కంప్యూటర్లు నిరుద్యోగం పెంచిందని భూపాయి విలువ తగ్గిందని అన్నారు. ప్రపంచదేశాలకు నిరాయుధీకరణ అవసరమని అన్నారు.

గోరంట్లు కళాశాలలో వృత్తివిద్యా కోర్సులు

కదిరి, మే 26 :

అనంతపురం జిల్లా గోరంట్ల మండలంలోని గోరంట్ల గ్రామంలో గల శ్రీమతి అగిరంపాపుమ్మ జూనియర్ కళాశాలలో ఈ విద్యా సంవత్సరంనుండే వృత్తి విద్యా కోర్సులు ప్రారంభించడానికి కృషి చేస్తానని మాజీ మంత్రి శ్రీ అగిరం వీరప్ప అన్నారు. ఇటీవల ఈ కాలేజీలో జరిగిన వయోజన విద్యా కార్యకర్తల శిక్షణ శిబిరా ప్రారంభోత్సవ సభలో ప్రసంగిస్తూ సర్పింగ్, ఆటోమొబైల్, కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్ కోర్సులు ప్రారంభించదలచుకొన్నట్లు మాజీ మంత్రి శ్రీ అగిరం వీరప్ప అన్నారు.

సభలో అనంతపురంజిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీ గన్వర్‌లాల్ ప్రసంగిస్తూ వయోజనులకు ఏడాది పాటు శిక్షణ ఇచ్చినంత మాత్రాన సరిపోదని, తదనంతర కొన్ని కోర్సులు ప్రవేశ పెట్టాలని లైబ్రరీ సౌకర్యం కల్పించాలని అన్నారు.

జిల్లాలోని పూర్తిగా వెనుకబడినే ఈ ప్రాంతములో వృత్తి విద్యా కోర్సులకు ప్రభుత్వం అనుమతి ఇవ్వాలని శ్రీ అగిరం వీరప్ప అన్నారు. వృత్తి విద్యల వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని కోర్సు అనంతరం వృత్తి విద్యల వల్ల జీవనోపాధి కల్పించుకొనవచ్చునని అయనపేర్కొనగా అంధ్రప్రదేశ్ విలేకరి తెలియచేశారు. అన్ని రంగాలలో వెనుకబడిన అనంతపురంజిల్లాలో వృత్తి విద్యలను అధికంగా ప్రోత్సహించాలని అగిరం వీరప్ప తెలిపారు. (కం)

పెనుగాలుల పలన భారీనష్టం

కైలాస్కోటూరు, మే 26 :

కైలాస్కోటూరులోని, దొమ్మవరం, కుబులవారిపల్లె, పి.వి. కండ్రిక, నేనగ్గారపల్లె, మాదవరంపాడు, పరికొన్ని చిన్నచిన్న పల్లెలలో గత అదివారం సాయంకాలం 6 గం. నుంచి వీచిన పెనుగాలులకు, అరటిచెట్లు, మామిడి చెట్లు, నిమ్మచెట్లు, కరిగి పడిపోయినాయి. ఇళ్ళ పైకప్పులు లేచిపోయాయి. విపరీతమయిన నష్టం వాటిల్లింది. అయితే త్రాగేటందుకు నీళ్ళు లేక, కరెంటు కోతవలన, ప్రజలు నానా ఇబ్బందులు పడుతుంటే, పెనుగాలులు నీటి పుష్పంటలు, యిండ్ల పైకప్పులు పోగొట్టుకొని ప్రజలు బాధపడుతున్నారు. కావున ప్రభుత్వం వెంటనే నష్ట పరిహారం తగిన సహాయము చేయవలసిన ప్రజలు కోరారు.

వెట్టి విముక్తిదారులకు ఉపాధి

కరీంనగర్, మే 26 :

ధర్మపురం డివిజన్ లోని 'మాల్యవంతం' గ్రామంలో వెట్టి చాకిరి నుండి విముక్తి పొందిన, అట్టి నుండికి బండి ఎక్లు భూమి మరమ్మత్తులకు గాను 37వేల రూపాయలు జిల్లా కలెక్టర్ మంజూరు చేశారని ధర్మపురం రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీయన్. వి. వీరభద్రరావు చెప్పారు.

అలాగే చిగిరెడ్డి గ్రామంలో వెట్టి చాకిరి నుండి విముక్తి పొందిన మాల్యవంతం గ్రామానికి చెందిన వారిలో 11 మందికి 3 బావులు త్రవ్వుకునేందుకు గాను జిల్లా కలెక్టర్ 60 వేలమంజూరు చేశారని బావులు త్రవ్వటం జరుగుతున్నదని ఆర్.డి.ఓ. తెల్పారు.

అడిక్మర్ : పీపాపగల 'అగ్రహారం' గ్రామంలో విముక్తి పొందిన 21 మందికి పట్టాలు యిచ్చినట్లు అందులో బావులకు గాను కలెక్టర్ డబ్బు మంజూరు చేయటం జరిగిందని ప్రస్తుతం అర్జీవేసిన బోర్లు త్రవ్వుతున్నారని యిప్పటికిపూర్తయితే తక్కినవి పక్కాగా బావుల నిర్మాణం గావించటం జరుగుతుందని శ్రీ వీరభద్రరావు 'ఆంధ్రపత్రికకు యిచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో తెలియజేశారు.

డివిజన్ లోని దాదిరోట గ్రామంలో 37మంది షెడ్యూల్డు కులాల వారికి ఎస్.సి. కార్పొరేషన్ ద్వారా ఒక్కొక్కరికి రెండెకరాల వంతున భూమిని కొని, వారికి జీవనోపాధిపై పట్టాలివ్వటం జరుగుతున్నదని, ధర నిర్ణయించారు యీ నెల 22న జనగాం పరం జాయింట్ కలెక్టర్ మరియు తనతోబాటు ఎస్.సి. కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గల కమిటీ భూమిని చూచి, పట్టాలు యివ్వగలదని అయన చెప్పారు.

నిత్యావసర వస్తువుల పంపిణీ విషయమై వివరిస్తూ తమ రెవెన్యూ డివిజనందు 96,738 అకుపచ్చకార్డులు, 18వేల పైచిలుకు పసుపుపచ్చకార్డులు మొత్తం ఒక లక్ష 17వేల కార్డులున్నాయి. వాటిలో 6417 కార్డులను బోగస్ కార్డులుగా గుర్తించి, తీసివేయటం జరిగింది, వాటి స్థానే అర్హులయినవారికి కార్డులివ్వటం జరుగుతున్నదన్నారు. తమ డివిజనకు ప్రతినెలా 2071 టన్నుల బియ్యం, 4 లక్షల 7వేల లీటర్ల కిరోసిన్, 90టన్నుల పామోలిన్ ఆయిల్ వస్తుంది. యీ నెలలో డివిజన్‌లోని ప్రతి అకుపచ్చకార్డు దారునకు రెండు కిలోలు, పసుపుపచ్చకార్డులకు నాలుగు కిలోల ప్రకారం పంచడారు, ఒక కిలో ప్రకారం పామోలిన్ ఆయిల్ యివ్వటం జరుగుతుందని ఆర్డీవో శ్రీ వీరభద్రరావు చెప్పారు.

కాగా ధర్మపురం పట్టణానికి ధర్మాంబకో అపరేటివ్ సొసైటీ వారి 4దుకాణాలు (స్టోర్స్) ద్వారా 19.50 పైసలకు కిలో ప్రకారం ఏర్పాటు వాటైనా కాస్తుకు కిలో చేటు కనగూనె తీసుకోవచ్చునని అయన తెల్పారు. (కం)

కడుపునొప్పి భరించలేక ఆత్మహత్య

హిందూపురం, మే 26 :

ముదిరెడ్డిపల్లెనివాసియైన మిట్టకు ప్రమణ్యం(36) అనే వ్యక్తి కడుపునొప్పితో బాధపడ 12వతేదీ మధ్యాహ్నం విషం తాగి ఆత్మహత్య చేసుకొన్నాడని టూటౌన్ పోలీసులు తెలిపారు, దర్యాప్తు జరుగుతుంది.

పదిహేనుమంది అరెస్టు

హిందూపురం, మే 26 :

హిందూపురం రూరల్ మండలం మలగూడెలో ఘర్షణలేసుతో 15మందిని పోలీసులు అరెస్టు చేసారు. ఈగ్రామానికి చెందిన అన్వర్‌ఖాన అనే యువకుడు వివాహితతో సంబంధం పెట్టుకున్నాడంటూ ఆ రెండువర్గాలవారు ఇటీవల వివాదానికి దిగారు. మొదట ఆ యువకుడికిట్టిన మహిళ తటపటాయిస్తూ ఆ తరువాత తనకి తండ్రి కూడా కొట్టడంతో తర్జనభర్జన జరిగిందని కేసు దర్యాప్తు చేస్తున్న ఎస్.ఐ. శ్రీ రంగనాథకాలు తెలిపారు. ఈ కేసులో అరెస్టుచేసిన నిందితులను కోర్టుకు పంపినట్లు చెప్పారు.

చెరుకు అభివృద్ధి మండలి అధ్యక్షుడిగా రామారావు

కరీంనగర్, మే 26 :

కరీంనగర్ జిల్లా మధ్యంపేటలో గల నిజాం షుగర్ ఫ్యాక్టరీ చెరకు మండలి అధ్యక్షుడిగా శ్రీ రామారావు (42)ను ప్రభుత్వం నియమించింది. ఇబ్రహీంపట్నం మండలంలో నియామాబాద్ సింగిల్‌విండో అధ్యక్షునిలో దాటు అదనంగా ఇద్దరు సభ్యులను ప్రభుత్వం నియమించింది. కోరుట్లకు చెందిన అంజాదేవి మెంపట గ్రామానికి చెందిన దొంగారెడ్డిని ప్రభుత్వం నియమించింది. నిజాం షుగర్ ఫ్యాక్టరీ స్థానంలో నాటినుండి, చెరకు అభివృద్ధి మండలి కమిటి వేయడం అని మొదటిసారి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
భూసేకరణ ప్రకటన
నమూనా 2-ఎ

జి.ఓ.ఆర్.టి. నం. 217 తేది 24-3-1988

ఈక్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన కరీంనగర్ జిల్లా మందరథని మండలము రచ్చపల్లి గ్రామములో ఉన్నభూమి ప్రకాశాత కార్యాలకు అంటే RSB of D/83 శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కాల్వ త్రవ్వకము నిమిత్తం అవసరమైనట్లు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం భావించినందువలన 1923 భూసేకరణ (సవరణ చట్టం) 1923లో 38వ చట్టంద్వారా సవరించిన విధంగా ఉండే 1894 భూసేకరణ చట్టంలోని 4వ విభాగపు (1)వ ఉప విభాగంలోని నిబంధనల మేరకు అవసరం గురించి అందరి సంతృప్తి పరచిన వారందరికి ఎటువంటి నిమిత్తం ఇందుమూలంగా నోటీసు యివ్వబడినది. ఆంధ్రప్రదేశ్ గవర్నరు గారు, చట్టంలోని 4వవిభాగపు (2)వఉప విభాగం ద్వారా లభ్యమైన అధికారమును వినియోగించేందుకు ప్రత్యేక ఉపకలెక్టర్ భూసేకరణ విభాగము పెద్దపల్లి గార్కి అయన నిర్బంధికి పనివారికి ఇందు మూలముగా అధికార మిస్తున్నారు.

ఎ) ఆ చట్టంలోని 3వ విభాగపు (సి) ఉప విభాగం క్రింద ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు ప్రత్యేక ఉప కలెక్టర్ భూసేకరణ విభాగము పెద్దపల్లి గారి నుండి ఆ చట్టంలోని 5-ఏ విభాగం క్రింద కలెక్టరు కర్తవ్యాలను నిర్వర్తించేందుకు ఇందుమూలంగా నియమిస్తున్నారు.

బి) ఆ చట్టంలోని 17వ విభాగపు (4)వ ఉప విభాగం క్రింద ఈ విషయంలో సత్వరమే చర్య తీసుకోవాల్సిన అవసరం ఉన్న దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు చట్టంలోని 5-ఏ విభాగపు నిబంధనలు ఈ విషయానికి వర్తించరాదని ఇందుమూలంగా ఆదేశిస్తున్నారు.

షరా : 1) జరుగు నిబంధనలు అమలుపర్చినప్పుడు (ఎ) భాగాన్ని వదిలి వేయాలి.

2) జరుగు నిబంధనలు అమలుపర్చినప్పుడు (బి) భాగాన్ని వదిలి వేయాలి.

షెడ్యూలు

జిల్లా : కరీంనగరం మండలం : మందని గ్రామం : రచ్చపల్లి

సర్వే నెం.	బుషికి లేక తరి	విస్తీర్ణం	పట్టాదారు & అనుభవదారు	సాగుభూమి లేదా బంజరు భూమి
1	2	3	4	6
46	బుషికి పట్టా	1-00	ప. జగ్గాను జలపతిరావు ముస్కుల రంగారెడ్డి బ. జె. వెంకట సర్వింహారెడ్డి జె. వెంకట రమ్మారావు జె. ప్రకాశరావు శనిగరం మల్లయ్య ,, చిన్న మల్లయ్య ,, లింగయ్య ,, వెంకటయ్య ,, మల్లయ్య s/o పాయిలు ,, సుధాకర్ s/o నర్సయ్య ,, రాజపోచయ్య మిర్యాల శేషిదేవు	సాగు భూమి
47	,,	1-14	ప. చిద్రాల బుచ్చిరెడ్డి జనగాను జలపతిరావు బ. మిర్యాల శేషిదేవి జె. ప్రకాశరావు జె. నారాయణరావు జె. జలపతిరావు	,,
62	,,	1-33	ప. జె. జలపతిరావు బ. జనగాను జలపతిరావు గుర్రం రాజమల్లు s/o రాజలింగు ,, వెంకటి s/o మల్లయ్య మల్యాల రాజం కిక్కర్ల కిష్టయ్య పాదుల రాజం మల్లిరెడ్డి వెంకటిరెడ్డి శేషరాజం s/o మల్లయ్య	,,
65	,,	0-06	ప. జె. నారాయణరెడ్డి బ. వెంకట రమణారెడ్డి వెంకట సర్వింహారావు	,,
67	,,	3-14	ప. జనగాను నారాయణరావు	,,
75	,,	0-19	ప. జె. జలపతిరావు	,,
89	,,	0-09	ప. జె. నారాయణరావు	
	మొత్తం	8-13		

స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఎల్.ఎ. విభాగం ఎస్.ఆర్.ఎస్.పి. పెద్దపల్లి — స్పెషల్ కలెక్టర్, ఎస్.ఆర్.ఎస్.పి. పోచంపాడు — సెక్రటరీ టు గవర్నమెంటు బి. (పి.డబ్ల్యు) విభాగము ఎ.పి. హై.

తెలుగు సమాచారం : Ro. No. 19-328-1/KMR/Adl/C1/87

తిరుమల తిరుపతి దేవస్థానములు
తిరుపతి

శ్రీ వేంకటేశ్వర బదిర శిశు విద్యాలయము
భీమవరం - పశ్చిమ గోదావరి జిల్లా

ఈ సంవత్సరముండైనది 8వసంవత్సరము లోపు వయస్సు గల బదిర బాలబాలికలను పై పాఠశాలలో చేర్చుకొనుటకు దరఖాస్తులు కోరబడుచున్నవి. పూర్తి వివరాలతో పారమును ప్రాస్పెక్టసను పదవ తరగతి హెడ్మాస్టరుగారి అధ్వర్యములో రు.1.50 స్టాంపుల అతికించి స్వంత చిరునామా కవరు పంపి పి నెం 15వ తేదీనుండి 31వ తేదీవరకు పొందవచ్చును.

సక్రమముగా పూరింపబడిన దరఖాస్తు పారములు జూన్ 10వ తేదీ వరకు స్వీకరింపబడును. విద్యావిధానము తెలుగులో జరుపబడును. వివరాలు పనిచేయు.

Roc No. 27801/PR.4.Advt.47/88 dt 21.5.88

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

విజయ్ స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్
29-28/1-16, కోవెలమూడివారివీధి,
సూర్యారావుపేట, విజయవాడ - 2

31.3-88తో ముగిసిన ఆరు నెలల కాలం ఆడిట్ కాని (ఎక్స్‌టెండ్) ఆర్థిక ఫలితాలు

రూపాయలు లక్షలలో

	31-3-88తో అంతమయ్యే ఆరు నెలలకు	గత సంవత్సరం ఇదే ఆరునెలల కాలంతో 31-3-87 నాటికి	గత అకౌంట్ సంవత్సరం 1986-87
నికర అమ్మకాలు	226-62	185-18	234-33
ఇతర ఆదాయం	0-48	1-37	2-06
ముడిసరుకుల వినియోగం	148-29	85-13	135-17
వేతనాలు	28-99	28-37	43-03
వడ్డీ	18-97	22-17	49-95
మొత్తంలాభం/నష్టం(+)	23-87	(+) 6-01	(-)23-67
డిప్రిసియేషన్‌కోసం	29-01	24-05	48-71
పన్నులకోసం	—	—	—
నికరలాభం/నష్టం (డిప్రిసియేషన్ మరియు పన్నుల విలువ)	(-)5-14	(-)18-04	(-)72-38

విజయ్ స్పిన్నింగు మిల్సు లిమిటెడ్ కొరకు
ఇ. బి. వి. రాఘవయ్య,
జె.యం.డి.

తేది : 21-5-1988

ది ఆంధ్ర షుగర్స్ లిమిటెడ్
వెంకటరాయపురం, తణుకు

31 మార్చి 1988తో అంతమైన ఆరు నెలలకు ఆడిట్ కాబడని ఆర్థిక సమీక్ష ఫలితాలు (అంచనాలు)

రూ. లక్షలలో

	31-3-88తో అంతమైన ఆరు నెలలకు	గతదిన సంవత్సరంలో ఇదే కాలానికి అనగా 31-3-1987తో అంతమైన కాలానికి	గతదిన ఆర్థిక సంవత్సరం 1986-87 (ఆడిట్‌కాబడినది)
నికర అమ్మకాలు	2851-20	2592.05	4846.22
ఇతర ఆదాయాలు	245-16	180-04	417-21
	3096-36	2772-09	5263-43
ముడిసరుకుల వినియోగ	1465-72	1266-47	1408-34
వేతనాలు	248-99	216-75	354-51
వడ్డీ	98-95	68-71	128-29
మొత్తం ఆదాయం	329-14	477-76	739-24
డిప్రిసియేషన్‌కు కేటాయించినది	135-17	138-18	322-71
పన్నులకు కేటాయించినది	70-00	125-00	186-00
నికర ఆదాయం(డిప్రిసియేషన్ పన్నులు తీసివేసి)	123-97	214-58	230-53

ఫర్ ది ఆంధ్ర షుగర్స్ లిమిటెడ్,
ముళ్ళపూడి హరిశ్చంద్రప్రసాద్,
చేర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్

ఆంధ్రపత్రిక
శివలింకశంభుప్రసాద్
సంపాదకుడు: 1938-1972

అప్రతిష్టపాలయిన [illegible]

అల్లాబాద్ లోక్‌సభ స్థానానికి నామినేషన్ చేసిన మరునాడే తాను పోటీ నుంచి విరమించుకోవాలనుకుంటున్నానని చెప్పడం, మళ్లీ ఆమరునాడు విరమించడం లేదు, పోటీచేస్తున్నానని చెప్పడం-పరిపక్వం చెందిన రాజకీయ వేత్త వ్యవహరించవలసిన తీరుకాదు. ఈ విధంగా చేయడం వల్ల జనమోర్చా నాయకుడు శ్రీ వి. పి. సింగ్ ప్రతిష్ఠ ఎంతగానో దిగజారిపోయింది. ఆయనతోపాటు ప్రతిపక్షాలకు కూడా తీవ్రమైన దెబ్బతగిలింది. ఈ పరిస్థితిని గుర్తించే ప్రతిపక్షాల నాయకులంతా ఒక్కసారిగా శ్రీ సింగ్‌కు పోటీ నుంచి విరమించవద్దని విజ్ఞప్తి చేశారు.

రాజకీయాలలో వివిధ పార్టీలు ఒకరిపైఒకరు సవాళ్ళు విసరుకోవడం పరిపాటే. అల్లాబాద్ ఉపఎన్నికలో తిరిగి అమితాభ్‌బచన్‌ను పోటీపెట్టండి చూస్తాం అన్నారు ప్రతిపక్షాల వారు. శ్రీ బచన్ ఉంటేనే తాను పోటీ చేస్తానని శ్రీ సింగ్ అన్నారు. కాంగ్రెసు వారు అభ్యర్థి విషయంలో ఎంతో చాకచక్యంగా వ్యవహరించారనే చెప్పాలి. తమ అభ్యర్థి పేరు బయటపెట్టకుండా ఆఖరి క్షణంలో శ్రీ సునీల్‌శాస్త్రిచేత నామినేషన్ వేయించారు. బచన్ ఉంటాడో, ఉండడో తెలియక అయోమయ పరిస్థితిలో పడిపోయిన శ్రీ సింగ్ నామినేషన్‌ను దాఖలు చేయవలసివచ్చింది.తీరా "అయోధ్యార్థాం"తెలిశాక శ్రీ సింగ్ మరీ అయోమయంలో పడిపోయారు. ఆ అవస్థలోనే పోటీ నుంచి తప్పుకోవాలని అంతరాత్మ ప్రబోధం చేస్తోందని చెప్పి ఉంటారు. ఈ ప్రకటన చేసిన తరువాత శ్రీ సింగ్ పరిస్థితి మరీ అధ్వాన్నమైంది. కారణాలు ఏమి చెప్పినా విజయంపై ఆయనకు నమ్మకం లేదేమోనన్న అభిప్రాయం ప్రజలలో కలగడం సహజం. రాజీవ్‌గాంధీకి ప్రత్యామ్నాయ నాయకుని హోదామాట అలా ఉంచి అసలు రాజకీయంగానే అస్థిరత్వంలో పడిపోయారు. ఈ "పూబి" నుంచి ఏ విధంగానయినా బయట పడకపోతే రాజకీయ భవిష్యత్ లేదని ఆయన గ్రహించి ఉండాలి. దీని నుంచి తేరుకొనడానికి ప్రతిపక్షాల విజ్ఞప్తి, కాంగ్రెసు కార్యదర్శి శ్రీ గులాంనబీఅజాద్ ప్రకటన లభించాయి

కాంగ్రెసువారు ఉపఎన్నికలలో అమితాభ్‌బచన్‌ను పోటీ పెట్టకపోవడమే శ్రీ సింగ్ విజయంగా ఆయన వర్గం చెప్పుకుంటోంది. నిజమేకాని, ఆయన పోటీనుంచి తప్పుకుంటున్నారనీ తరువాత లేదనీ చెప్పడం కాంగ్రెసువారికి మరింత విజయంగా పరిణమించింది. చివరకు ఓటర్ల నిర్ణయం ఎలా ఉంటుందో తెలియదుకాని మొదట శ్రీ సింగ్‌కు అప్రతిష్ఠ రావడం మాత్రం జరిగింది. శ్రీ సింగ్ పొరపాటు మరొకటి కూడా ఉంది. ఆయన సభ్యత్వం ముగిసేవరకు కాంగ్రెసు పార్టీకిచెందిన రాజ్యసభ సభ్యుడుగానే కొనసాగారు. కాంగ్రెస్ వారు ఆయనను పార్టీనుంచి బహిష్కరించినా, పార్టీ ద్వారా వచ్చిన రాజ్యసభ సీటును, మంత్రిగా ఉన్నప్పటి భవనాన్ని వదులుకోలేకపోయారు. పదవీ కాంక్ష లేదని చెప్పుకుంటూ నైతిక ప్రమాణాలను నెలకొల్పలేకపోయారు. ఇవేమీ చేయకుండా సిద్ధాంత రాజకీయం కోసం పోరాడతానని శ్రీ.సింగ్ చెప్పడం ఆశ్చర్యంగా ఉంది.

కాంగ్రెసు నుంచి బహిష్కరించబడినప్పుడు శ్రీ సింగ్‌పై ప్రతిపక్షాలు ఎన్నో ఆశలు పెట్టుకొన్నాయి. బోఫోర్స్, ఫెయిర్‌ఫాక్స్ కుంభకోణాలలో ఆయన రహస్యాలను వెల్లడించగలడనీ, దానితో రాజీవ్‌గాంధీకి పతనం తమకు అధికారం తప్పదనీ ప్రతిపక్షాలు ఆశించాయి. కాని ఆయన ఏమీ చెప్పలేకపోవడంతో అంతవరకూ ఆయనే శరణ్యమన్న పార్టీలు దూరమైపోయాయి. అల్లాబాద్ ఉపఎన్నికలో ఏ విధంగానయినా కాంగ్రెసును ఓడించాలని శ్రీ సింగ్‌ను ఉమ్మడి అభ్యర్థిగా వారు ప్రకటించారు. కాని ఈ పార్టీలు తమను పూర్తిగా సమర్థిస్తాయన్న నమ్మకం లేదేమో- తాము తప్పుకోవాలనుకొంటున్నట్లు ప్రకటించారు. మళ్ళీ ప్రతిపక్షాలు సమర్థిస్తాయని చెప్పటంతో ఆయనకు ధీరత కలిగి ఉండాలి. కాని కారణాలు ఏమైనప్పటికి ఈ వ్యవహారంలో శ్రీ సింగ్ నవ్వులపాలుకాక తప్పలేదు.

జనతాలో సర్దుబాటు

ఇటీవలి పరిణామాలు జనతా పార్టీలో చీలికకు దారితీస్తాయేమోనని చాలామంది భయపడడం జరిగింది కాని మొత్తంమీద ఒక సర్దుబాటు కుదిరి కనీసం తాత్కాలికంగానైనా సంక్షోభం నివారింపబడడం హర్షించదగిన విషయం. శ్రీ చంద్రశేఖర్ లోక్‌దళ్(ఎ)ను జనతాలో విలీనం చేసినపుడు కుదుర్చుకున్న ఒప్పందానికి అనుగుణంగా శ్రీ అజిత్‌సింగ్‌కు పార్టీ అధ్యక్ష పదవీబాధ్యతలు అప్పగించడంలో కృతకృత్యులు కాగలిగారు కాని ప్రస్తుత సర్దుబాటు తీరును పరిశీలిస్తే అధ్యక్షునిగా శ్రీ అజిత్‌సింగ్‌కు పార్టీపైగల ఆధిపత్యం పరిమితమయినది మాత్రమేనని ఎవరికయినా అనిపిస్తుంది. ఒక దశలో పార్టీ అధ్యక్షపదవికి అభ్యర్థిగాభావించబడిన శ్రీ మధుదండావతె ఈ రాజీ పరిష్కారంలో భాగంగా జనతా పార్లమెంటరీ బోర్డు అధ్యక్షునిగా నియమితులయ్యారు. సంస్థాగత ఎన్నికలు జరిగే వరకు (ఆరునెలలలో జరగవచ్చునని భావించబడుతోంది) పార్టీ జాతీయ కార్యవర్గం, జాతీయ మండలి స్థానంలో ఈ పార్లమెంటరీ బోర్డు సర్వాధికారాలతో వ్యవహరిస్తుంది. పార్టీ అధ్యక్షుడు శ్రీ అజిత్‌సింగ్ ఈ పార్లమెంటరీ బోర్డుతో సంప్రదించి నిర్ణయాలు తీసుకోవలసివుంటుంది. అలాగే పార్టీ సంస్థాగత ఎన్నికలసంఘం అధ్యక్షునిగా శ్రీ బిజుపట్నాయక్ నియమితులు కావడం శ్రీ అజిత్‌సింగ్ వ్యతిరేకవర్గం వారికి బలంగా చెప్పుకోవచ్చు. మొత్తం ఆరుగురు కొత్త ప్రధాన కార్యదర్శులలో ఒక్కరు-శ్రీ రామ్‌నరేష్‌యాదవ్ మాత్రమే లోక్‌దళ్ (ఎ) నుంచి వచ్చినవారు. తొమ్మిది మంది సభ్యులు గల జనతా పార్లమెంటరీబోర్డులో కూడా శ్రీ అజిత్‌సింగ్ వ్యతిరేకవర్గం వారే ఎక్కువ అని చెప్పబడుతోంది. ఇదంతా గమనించినపుడు శ్రీ అజిత్‌సింగ్‌ను పార్టీ అధ్యక్షునిగా చేయడాన్ని వ్యతిరేకించిన వారికి కొంత సంతృప్తి కలిగించగలదని అనుకోవచ్చు. ఈ సర్దుబాటు విలీనానికి గట్టి ప్రాతిపదిక కాగలదని ఆశించాలి.



[గత సంచిక తరువాయి]

12 కాంపౌండ్ గేటుదగ్గర్నే మంజు ఎదురై తనదు లోనికి అడ్డొస్తే దాగుమ్మా. అని అలాగా గేటువైపు చూశాడు. కాని అక్కడెవరూ లేరు.

మనోహారం చంపుకోలేక ఆ సమ్మ అమ్మ రహస్యంగా తమ్ముడి-యింటికి వెళ్ళింది. అప్పుడు యింటిలో మాధవి తప్ప మరెవ్వరూ లేరు. వచ్చిన వాళ్ళని మాధవి హర్షోన్మాదంలేదు సరికదా అవమానించింది. మరెప్పుడూ ఈ యింటి గుమ్మం తొక్కవద్దని ఛీనించింది...

ఆ సంఘటన జ్ఞాపకం వచ్చి- కాంపౌండ్ గేటుమీద వేసిన చేతిని వెనక్కి లాక్కుని ముందుకు నడిచారు రమ. కాని మనసు ఒప్పక మళ్ళీ వెనక్కి వచ్చారు గాని లోనికి వెళ్ళడానికి ధైర్యం చాలలేదు.

మంజుని చూడాలన్న తపన ఒకవైపు-

అవమానం ఎదురవుతుందేమోనన్న భయం మరోవైపు.

గుండాటనపడుతూ ఆ వీధిలో నాలుగైదుసార్లు అటూ ఇటూ తిరిగారు రమ. అనుమానించిన పక్కింటి పెద్దమనిషి ఎవరో- రమని నిలదీశాడు- ఎవరివయ్యా నీవు? ఎందుకలా తిరుగుతున్నావ్?. అని.

ఏం చెప్పాలో, ఎలా చెప్పాలో. చెబితే అతను నమ్ముతాడో, లేదో- తెలియక ఏమీ చెప్పకుండానే తడబడ్డే అడుగులో గబగబ వెళ్ళిపోయారు రమ.

"దొంగవెధవ!" అని అయన స్పష్టంగా గొణుక్కోవడం విని- తనని తానే తిట్టుకున్నారు రమ.

చిన్నప్పటినుండీ అవమానాలు, అనాదరణ తప్ప ప్రేమ, గౌరవం చవిచూడని రమ మనసులో ఏదో న్యూనతాభావం అలుముకుంది. అందరూ తనకంటే అధికులే. అన్న భావం ప్రబలింది. మనసులో మాట ఎవరితోనూ చెప్పుకోలేదు. ఎవరినీ దిక్కరించలేదు- లోలోనే దాగపడిపోతూ వుంటారు. కొత్తవాళ్ళతో ఫ్రీగా మాట్లాడలేరు.

పెద్ద అయిన తర్వాతకూడా ఆ న్యూనతా భావం తొలగిపోలేదు.

గబగబ బస్‌స్టాప్ వద్దకు నడిచి బస్‌లో కూర్చున్న తర్వాత ఒక దృఢ నిర్ణయాన్ని వచ్చేశారు రమ- ఇంక మామయ్యగారింటికి ఒంటరిగా వెళ్లరాదని!

కాని మంజుని ఒక్కసారి చూడాలన్న కోరిక క్షణక్షణానికి పెరిగిపోతోంది. ఇంక అణచుకోలేక-

ఒక శనివారం మధ్యాహ్నం నాలుగుగంటలకే ఉమన్స్ కాలేజీవైపు వెళ్ళారు... ప్రిన్సిపాల్‌ని కలుసుకుని మంజుగురించి అడిగితే సరిపోయేది.

నీకూ, ఆమెకూ ఏమిటి సంబంధం? బంధువైతే యింటికివెళ్ళి కలుసుకోవచ్చు కదా- అని ఆమె అడిగితే తనవద్ద సరియైన సమాధానం లేదు. జులాయి వెధవ. అని తిట్టవచ్చు ఆమె.

అందువల్ల గేటువద్ద వీటువేయడమే మంచిది. అనుకున్నారు.

పావుగంట గడిచింది...

గుంపులు గుంపులుగా వస్తున్న అమ్మాయిల్లో మంజుని గుర్తించడం ఎలా? అందరూ మంజూలానే కనిపిస్తున్నారు!

మీలో మంజు అనే అమ్మాయి ఉందా? అని అడగలేక్కి- సభ్యత సంగతి అటుంచి- వాళ్ళేమంటారో పన్న జంకు.

మంజుని గుర్తించడం ఎలా అని గుండాటన పడుతున్న అతని నిరీక్షణ ఫలించింది! మంజు కనిపించింది!!

పొట్టి జుట్టు... అమాయకమైన మొహం... పెద్ద కళ్ళను మరింత పెద్దవి చేసి తల ఎగరేస్తూ మాట్లాడే విధానం...

సందేహంలేదు... ఆమె మంజూయే!

కాని ఆమెచుట్టూ చాలామంది అమ్మాయిలున్నారు. వేళాకోళాలాడుకుంటూ, ఎప్పుకుంటూ వాళ్ళు సిటీబస్ స్టాండ్‌వైపు వెళుతున్నారు.

వాళ్ళని ఫాలో అవుతూ- మంజు దృష్టిని ఆకర్షించడాన్కి ఏం చేయాలా అని ఆలోచిస్తున్నాడు రమ.

సినిమాల్లో అయితే- ఈ పరిస్థితిలో హీరోచేసే పనులు జ్ఞాపకం వచ్చాయి గాని సత్యత కాదు... ఏంచేయాలి?.. చివరకు- బస్ స్టాండ్‌లో ఆమెకు ఎదురుగా నిలుచుంటే, తనని గుర్తించి ఆమెయే పలకరించవచ్చు- అనుకున్నాడు.

గుంపులో ఒక అమ్మాయి వెనక్కి చూస్తూ మంజుతో అంది "చూడవే, నీకు మరో భక్తుడు!" అని.

నడక వేగం తగ్గించి మరో అమ్మాయి అందుకుంది "భక్తుడా? వాడీగార్డా?"

"వాడీగార్డులు హత్యలుకూడా చేస్తారేవ్, జాగ్రత్త!" మరో అరిచ.

అందరూ కిలకిలా నవ్వేసి వెనక్కిచిరిగి అగాడు. మంజు ఒక అడుగు ముందుకు వచ్చి "దమ్ము దులపమంటావా?" అంది చెయ్యి ఊపుతూ.

హఠాత్తుగా జరిగిన ఎదురుదాడికి దిగ్భ్రాంతిచెందాడు రమ. తల వాలిపోయింది. ముఖం జేవురించింది. కాలీజీ రోజుల్లో అవర ప్రవరాఖ్యుడు అని పేరు పొందిన తమ వీళ్ళ దృష్టిలో- రోడ్ సైడ్ రోమియో!

ఛీ ఛీ! తన ముఖం వాళ్ళకి కనిపించకుండా- భూమి బ్రద్దలై తను అందులో కూరుకుపోతే బాగున్ను.

ఎంత ప్రయత్నించినా అగని కన్నీరు వెచ్చగా ముక్కుమీదకు జారడంతో మళ్ళీ ఛీ ఛీ అనుకున్నారు.

అతని అవస్థ చూసిన అమ్మాయిలు నవ్వుకుంటూ వెళ్ళిపోయారు.

వాళ్ళు కాస్త దూరం అయాక- అప్పుడు తల ఎత్తుకోగలిగారు రమ! కాని అతని హృదయం తీవ్రంగా గాయపడింది. తన బరువుని తనే మోసుకోలేని వాడిలాగ కాళ్ళు ఈడ్చుకుంటూ నడక ప్రారంభించాడు.

[ఇంకావుంది]

అక్షరాస్యతా ఉద్యమం

మన ప్రజాస్వామ్య వ్యవస్థలో స్త్రీలకు 18 వత్సరాలు, పురుషులకు 21 సంవత్సరాలు నిండిన ప్రతివారికి ఓటు హక్కు కల్పించబడింది. కాని దానిని సద్వినియోగపరచుకునే, కనీస విద్యాజ్ఞానం కానీ, స్వంత ఆలోచనగాని మనం కల్పించకపోవడంవల్లనే మనం మన వ్యక్తిత్వాలను కోల్పోయి, ధన, కుల, మత, వర్గ, వర్ణ, వ్యక్తి తగాదాలతో నిండి, ఒక్కడుగైనా ముందడుగు వేయలేకపోతున్నాం. దీనికి కారణం విద్యారంగంపై చిన్నచూపే.

విద్య ప్రజాస్వామ్య వ్యవస్థకు జీవగర్ర. అందునా వయోజనవిద్య మన నిరుపేదరహక్కు. అనియతవిద్యమనకు శ్రీరామరక్ష అని మదుపరాదు. మన ప్రజల్లో నాటుకునివున్న మూఢవిశ్వాసాలని, మూర్ఖత్వాన్ని సమూలంగా నాశనంచేయాలన్న వారిని కర్తవ్య నిర్వహణ వైపు మళ్ళించాలన్నా విద్యావ్యాప్తి ఒక్కటేశరణ్యం.

శరవేగంతో జాఢపాలుగా విస్తరిల్లుతున్న కాత్రీయవిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియపర్చి, వారిని కూడా స్వాతంత్ర్యధారంలో భాగస్వాములుగా చెయ్యాల్సిన అవసరమెంతో వుంది.

ప్రపంచం మొత్తంమీద 1971లో 76 కోట్లమంది నిరక్షరాస్యులుండగా, ఆ సంఖ్య 1981 నాటికి 82.4 కోట్లకు చేరుకుంది. ఈనాడు ప్రపంచములో ప్రతి 100 మందిలో 30 మంది నిరక్షరాస్యులే. ప్రపంచంలోని, నిరక్షరాస్యుల్లో ఎక్కువమంది అంటే 60 కోట్ల వరకూ, ఆసియాఖండంలోనే వున్నారు. అందులో దాదాపు 44 కోట్ల మంది ఇండియాలోనే వున్నట్లు యునెస్కో లెక్కలు చెప్పతోంది. ఇలా పెరిగితే క్రీ॥శ॥ 2 వేం నాటికి ప్రపంచంలో నిరక్షరాస్యుల సంఖ్య 100 కోట్లకు చేరుకొంటుందని అంచనా.

1981వ సంవత్సరం జనాభా లెక్కలప్రకారం భారతదేశంలో అక్షరజ్ఞానమున్న వాడు 24.7 కోట్లమంది మాత్రమే. మిగిలిన 43.7కోట్లమంది నిరక్షరాస్యులే. అంటే నూటికి 64 మంది నిరక్షరాస్యులేనన్నమాట.

1951 నాటి లెక్కల ప్రకారం చూస్తే-అక్షరాస్యుల శాతం పెరిగినా- నిరక్షరాస్యులసంఖ్య మాత్రం పెరుగుతోందనే సగ్గు సర్వం మదుపలేనిది, మనకు మాయని మచ్చలాంటింది.

వ్యక్తిగతంగా విద్య లేకపోయినా, బ్రతికేయడం పెద్ద కష్టం ఏమీ లేకపోయిన, "అవిద్య"; దేశాభివృద్ధికి గొడ్డలిపెట్టు. పుక్కిటి పురాణకథలకు కాలం చెల్లింది. ప్రశ్నించే జ్ఞానాన్ని పుట్టుకతోనే అబ్బుతున్న ఈ రోజుల్లో- ఇంకా- అక్షరజ్ఞానమే లేకుండా- కూన్యంవైపు దిక్కులుచూసే వారిందరున్నారంటే సిగ్గుపడాల్సింది కేవలం ప్రభుత్వమే కాదు. అక్షరజ్ఞానమున్న వారందరం తలలు వంచుకోవల్సిందే. పైగా చదువుకుంటే ఏమి వస్తుందనే భావనను ప్రచారంలో పెట్టడం మన దౌర్భాగ్యం.

ఈ నిరక్షరాస్యతా సంఖ్యను; వాటి దుష్ఫలితాలను చూసే మన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 1950 - 1960 సంవత్సరాల మధ్యే; ప్రాథమిక విద్యకు ప్రాధాన్యత ఇచ్చాయి. అయినా సత్ఫలితాలు శూన్యం. అందుకే అక్షరాస్యతా వ్యాప్తికి ఎన్నో పథకాలు చేపట్టడం జరిగింది.

6 వ పంచవర్ష ప్రణాళికాంతానికి అనియత విద్యాపథకాల లక్ష్యసాధనలోనూ, 15-35 సంవత్సరాల మధ్యనున్న దాదాపు 15కోట్ల వయోజనుల్ని అక్షరాస్యులుగా- మందడానికి చేసిన కృషి పైఫలం చెందింది.

పేదరికం, అజ్ఞానం, జనాభా పెరుగుదల, ప్రభుత్వ పైఫలాలు- పాల్ ఆఫ్ యాక్టివిటీ లేకపోవడం, ముఖ్యంగా విద్యపై ఇచ్చుతాలం బహు స్వల్పంగా ఉండడం నిరక్షరాస్యత పెరగడానికి కొన్ని కారణాలుకావచ్చు.

అవినీతి అంతస్వం-అవినీతి, శిక్షణ పొందని ఉపాధ్యాయుల నియామకం. ఉపాధ్యాయుల్లో సేవాభావం లోపించడం-సేవాభావంతో అంకితమవుతున్న ఉపాధ్యాయులకు సరయిన జీతభత్యాలు లేకపోవడం మరికొన్ని కారణాలు.

మొన్ననీమధ్యనే దినపత్రికల్లో మన రాష్ట్రప్రభుత్వం వయోజన విద్యకో "ప్రోత్సాహక పథకం" చేపట్టిందని చదవడం జరిగింది. దీని ప్రకారం వయోజనులు చదవడం, రాయడం, నేర్చడంతోపాటు స్వయం ఉపాధికి అవసరమైన ఆర్థికసహాయం అందించడానికి మన వయోజనవిద్యా డైరెక్టరేట్ రూపకల్పన చేస్తోందనేది సంతోషించదగిన విషయం.

"అక్షరాస్యతా ఉద్యమాన్ని" సఫలీకృతం చేయాల్సిన అవసరం ప్రతి ఒక్కరిదైనా ఉంది.

—వేమూరి రాధాకృష్ణమూర్తి

లేఖలు

నిరుద్యోగుల పాలిట శాపం

అయ్యా, ఏ దేశానికైనా యువతరం వెన్నెముక మరియు డైనమిక్ పవర్ అని మనదేశంలో మాత్రం యువతరం నిర్లక్ష్యానికి, క్రమశిక్షణా రాహిత్యానికి రాజకీయ స్వార్థానికి బలైపోవటం చెడదగా మారుతున్న రోజుల్లో నిరుద్యోగులను తయారుచేసే కర్మాగారములుగా నేటి విశ్వవిద్యాలయాలు విద్యాసంస్థలు మారుతున్న రోజుల్లో, కొత్త-కొత్త ఉద్యోగవకాశాలు యువతరం నిరుద్యోగిని నిరుద్యోగులకు కల్పించవలసిన తరుణంలో మనరాష్ట్రం మరో తిరోగమన దిశలో ఉన్న వారినే తీసివేసి పొదుపు పథకాలు తీసుకోవడం చెంపపగీ సంవత్సరాల తరబడి పనిచేస్తున్న వారిని రెగ్యులర్ చేయకుండా తీసివేసే చర్యలు అంతోళనకరం, నిరుద్యోగులను మోసంచేసే పబ్లిక్‌సర్వీస్ పరీక్షలు ఎందుకు? పరిశ్రమలు, ప్రాజెక్టులు లేని రాష్ట్రంలో అసమర్థ పాలనలో నిరుద్యోగం, కరువు, దీదరికం దోపిడీ తప్ప మిగిలేది ఏమిటి?

పర్వతం శ్రీ వెంకట సత్యనారాయణ, విస్సన్నపేట, 521 215

తెలుగువారి పండుగలు పండుగలుకావా?

అయ్యా, 18 మే బుధవారం నాడు రంజాన్ పండుగ సందర్భంగా ఆ రోజంతా కరెంటు సరఫరాచేసారు జంట నగరాలలో. ముస్లింల పండుగని, కరెంటు, పాలు, నీళ్ళు రోజంతాంటే ఎక్కువగా సరఫరా చేశారు. సరఫరా చెయ్యడ్డా అని మేము అనడం లేదు. రంజాన్ పండుగ సందర్భంగా మన ముస్లిం సోదరులకు సహాయసహకారాలు చేయవలసిందే! మంచిపనే. మరి శుభవిధంగా పై కాళులు (కరెంటు, పాలు, నీళ్ళవాళ్ళు) వాడు మన తెలుగు పండుగలకు కరెంటు, పాలు, నీళ్ళుపూర్తిగా రోజంతా సరఫరా చెయ్యరు ఎందుకు? తెలుగువాళ్ళపండుగలంటే పైడిపార్టుమెంట్స్ వాళ్ళకు అంత నిర్లక్ష్యమా? మొన్నవెళ్ళిన ఉగాది, శ్రీరామనవమి పండుగలకు ఆయా పండుగరోజుల్లో రోజంతా కరెంటు సరఫరా ఎందుచేతచెయ్యలేదు? పాలుఎక్కువగా సరఫరా చేయలేదు, నీళ్ళు ఎక్కువగా వదలలేదు. హైదరాబాదు నగరంలో తెలుగువారి పండుగలకు అసలు విలువ లేదు. ప్రక్కకు తీసిపారేస్తారు. అదే ముస్లిం పండుగలు అయితే ఆ పండుగలకు కరెంటు, వాటర్ వర్క్స్, డైయిరీ డెవలప్‌మెంట్‌డిపార్టుమెంట్సు వారు ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇకముందు తెలుగువారి పండుగలకు కూడా ఎంతగానో ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావుగారికి "ఆంధ్రపత్రిక" ముఖంగా కోరుకుంటున్నాము.

న్యాయపతి రమేష్‌బాబు, 1.4-880/2/23, గ్రాంనధీగరం, న్యూబాకారం, హైదరాబాగు. 500 380.

పోస్టల్ ఛార్జీలు

అయ్యా, ఇటీవల పోస్టల్ డిపార్టుమెంట్‌వారు ఛార్జీలు విపరీతంగా పెంచినారు. రు. 200/లకు ఎమ్.ఓ.కమీషన్ రు: 10/ చేసినారు. ఇది చాలా దారుణం. రైల్వేలో గూడా ఇలాగేచేసినారు. ఈ రెండు శాఖలూ తమఉద్యోగులకు పొదుపుకాలు కలుగజేసేందుకనే ఆదనపు ఇచ్చులను ప్రజల మీద రుద్దుతున్నారు.

ప్రభుత్వమే ఇలాగ చేస్తూపోతే ఇక ఎవరికి చెప్పుకోవాలి?

పారలల్ పోస్టర్ సర్వీసు ప్రోత్సహించడం. అంచెలవారీ వాహనాల సర్వీసు (రైల్వే, ఆర్.టి.సి ప్రభుత్వాన్నయంగా) చేయాలి ప్రభుత్వం.

పాపయ్యశాస్త్రి, హాస్పిటల్ రోడ్, పెద్దాపురం.

ఒరిగేదేమీ లేదు

అయ్యా, పండుటెండలను సహితం లెక్కచేయకుండా ఎంతోవ్యయ ప్రయాసాలతో విజయవాడ సమీపంలోని శాతవాహనపురంలో ఈనెల 22 నుండి ప్రారంభం కానున్న మహానాడు ఉత్సవాలకు దేశం ప్రభుత్వం ఎంతో వ్యయాన్ని ఇచ్చుతోంది. సంకేమ కార్యక్రమాలంటూ ఎంతో వ్యయాన్ని ఇచ్చుచేస్తోంది. ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే వుంది. అన్నపూర్ణ అయిన ఆంధ్రదేశం నేడు అరలిచావులతో, కడుపు కాటకాలతో కటకటలాడుతుంటే మరొకవైపు విద్యుత్ కొరతవల్ల పరిశ్రమలన్నీ మూతపడి వున్నవి. ఇంకొకవైపు తీవ్రవాదుల కార్యకలాపాలు మితిమీరుతున్నాయి. మహానాడువంటి కార్యక్రమంకు ఉపయోగించే వ్యయంతో రాష్ట్రంలో అసంపూర్తిగా వున్న ప్రాజెక్టులను, ఫ్యాక్టరీలను పూర్తిచేసి నిరుద్యోగ సమస్యను నిర్మూలించటానికి తోడ్పడాలి. గతంలో జరిగిన మహానాడులవల్ల జరిగిందేమీలేదు.మహానాడు కార్యక్రమానికి కాంగ్రెసేతరులను పిలిచి కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించటం తప్ప రాష్ట్ర ప్రజలకు ఒనగూరే ప్రయోజనం ఏమీలేదు.

మల్లిడి సురేంద్రరెడ్డి, కొంకుదుడు 533 345.

కక్షపలదు

అయ్యా! ఈ సంవత్సరం 10వతరగతి సైన్సుపరీక్ష చాలాకష్టంగా ఇచ్చారు ఇప్పటివరకు జరిగిన 10వతరగతి పరీక్షలలో అన్నిపేపర్లు బాగానేయిచ్చినారు. ఏ సంవత్సరం ఇంత కష్టంగా ఇవ్వలేదు. ఫిజిక్స్ పేపర్ (1) కష్టంగా యున్నది. సరే, 2వ పేపరు నేచురల్ సైన్సు(II)కూడా కష్టంగానే యున్నది. కనుక సైన్సుపరీక్షలో చాలావిద్యార్థులు తప్పుతాడు. ఈ సంవత్సరం టెన్త్ విద్యార్థినీవిద్యార్థులపై మీరుకక్షపలదు!

లంకవానుదేవరావు, దాసువారివీధి, బొబ్బిలి.



ఈయన పద్ధతే వేరు కాబోలు....

గౌరవనీయులైన పార్లమెంట్ సభ్యుడు శ్రీ పి. ఉపేంద్ర ఇటీవల బోఫోర్స్ విషయం గురించి రాజ్యసభలో ఎంతో మంది మాట్లాడుతూ ఉండగా ఎంచేతనో మరి తెలియదు కాని కొన్ని కాగితాలను, రూల్ పుస్తకాలను సెక్రటరీ జనరల్ బల్ల మీదికి విసురుగా పార వేసారట. ఈ అంశం తప్పకుండా ఎవరినయినా చికాకు పరుస్తుందనడంలో సందేహం లేదని ఎన్నో పత్రికలు వాఖ్యానించాయి కూడా!

ఈ విషయంపై డిప్యూటీ చైర్‌మన్ శ్రీమతి ప్రతిభా పాటిల్ రాజ్యసభ చైర్‌మన్ శ్రీ శంకర్ దయాల్ శర్మకు ఫిర్యాదు చేయడం కూడా జరిగింది. అసలు తమాషా ఏమిటంటే శ్రీ ఉపేంద్ర గారు ఇచ్చిన వివరణే.

ఆయన కాగితాలను, రూల్ పుస్తకాలను సెక్రటరీ- జనరల్ సిబ్బంది వద్ద నుంచి తీసుకున్నారట. సభలోంచి వెళ్ళిపోయేముందు వారి వద్ద నుంచి తీసుకున్న కాగితాలను, రూల్ పుస్తకాలను వారికే తిరిగి ఇవ్వాలి కదా. అందుకని వాటిని బల్లమీద పడేలా విసిరారట. (మహా గట్టిగా సుమా!)

తీసుకున్న వస్తువులను తిరిగి ఇచ్చే పద్ధతి ఇలాగే నేమో శ్రీ ఉపేంద్రగారే చెప్పాలని కొన్ని పత్రికలు అడుగు తున్నాయట. పొరపాటు ఒప్పుకోక అర్థంలేని వివరణలు ఇవ్వడం ఎందుకనో అని కొంత మంది పరిశీలకులు నవ్వుకొంటున్నారట!

—నేస్తం

ఉత్తరకాండ

యామిజాల పద్మనాభస్వామి

సర్గ - 98

—: పూర్వజన్మ :—

తస్మాన్నిర్యాత్యతాం సీతా
విపరం వా ప్రయచ్ఛసే
పాతాళేనా కపృథ్వేవా
వసేయం సహితత్తయా 8

కాబట్టి సీతను నాకు అప్పగించు. నా సీతతో నేను పాతాళంలోనో స్వర్గంలోనో ఎంతూ చీకూ చింతా లేకుండా. అప్పగించవా నాకు నీలోకి దారి చూపించు!

అనయత్వం హి తాం సీతాం
పర్తోఽహం మైథిలీ కృతే!
నమేదాస్యసి చేన్నీతాం
యదా రూపాం పహీతవే 9

నపర్వ శ్రవణాం కృత్స్నాం
విధయిష్యామి తే స్థితిం
నాశయిష్యామ్యహం ధామం
సర్వమాపో భవంత్వితి 10

మరిమరి చెప్తున్నాను. నా సీతను అప్పగించు! మనుపు చస్పట్టుగా సీతను అప్పగించవా కొండంలో కోనంలో అడవులో నిండుగా ఉన్న నీ ఉనికిని నాశనం చేస్తాను. భూమంతా జలమయం చేస్తాను.

ఏవం బ్రువాణే కాకుత్స్థే
క్రోధరోక సమన్వితే
బ్రహ్మా సురగణై స్సార్థం
ఉవాచ రఘునందనమ్ 11

కోపదుతో. శోకముతో రాముడిలా అనగా సురగణాలతో సహ అక్కడ ఉన్న బ్రహ్మ రాముణ్ణి ఉద్దేశించి అన్నాడు.

రామ! రామ! న సంతాపం
కర్తు మర్హసి సుప్రత!
స్మరత్వం పూర్వకం భావం
మంత్రం చామిత్ర కర్శన! 12

రామా! రామా! సదాచారవదుడవు. విచారించరాదు. శత్రుమర్దనా! నీ పూర్వ దశను స్మరించు!

సకలాత్వాం మహాబాహో!
స్మారయేయ మనుత్తమం
ఇమం ముహూర్తం దుర్ధర్ష!
స్మర! త్వం జన్మవైష్ణవమ్ 13

పురుషోత్తమా! నీకు నేను జ్ఞాపకం చెయ్యనక్కరలేదు. అయినా చెప్పవంని వచ్చింది. పురమికి వచ్చిన పురుషోత్తమువన్ను

(సశేషం)

నీళ్ల కోసం పసివాడికి నయితం ఎంత ఆరాటం! ఫొటో: సుబ్రహ్మణ్యంనాయుడు

పరివార సమేతులు

మన సమాజంలో జీవకారుణ్యం మీద ఉపన్యాసాలిచ్చేవాడున్నాడు. చీమల పనియోగార్థం చక్కెర నేలమీద చల్లే వాడున్నాడు. బ్రాంచేశాడుతప్తే ఏవైనా క్రిమికీటకాలకు హాని జరగవచ్చునేమో నని, సంధ్యాసమయం అయ్యే లోగానే ఆహారం ముగించుకునే వాడున్నాడు. ఇంతటి అహింసను ఆచరించే ఈ దేశంలోనే ఆవుకువుల్ని పెద్ద పాలిగిన్నెల్లో పడ్డనే చేసుకుని పేసుకునే కుటీర కుటుంబాలుండేవి. గర్భస్థ శిశువు అడ్డుపడ్డ అని తెలియగానే గర్భ స్రావం చేయించుకోడానికి సిద్ధపడుతున్నాడు నవీన కుటుంబీకులు. ఉత్తర హిందూస్థానంలో ఈనాటికీ అనేకభోట్ల బాల్యవివాహాలు విచ్చలవిడిగా జరిగి పోతున్నై. భర్త మృతిచెందితే ఈ బాల్య వితంతువులను ఎలాంటి శ్రమ దోపిడికి గురిచేస్తారో అందరూ ఎరిగి నదే.

స్త్రీలయెడల మన నైజరి ఇలాంటి దైనపుడు, సరి సహగమనాచారాన్ని ప్రత్యక్షంగా ప్రోత్సహించకపోయిన, "ఇదిఅనాగరికం, దయావిహీనం" అని ఎలుగెత్తి చాటడానికి ఎక్కువమంది ముందుకు రాక పోవడంలో ఆశ్చర్యం లేదు. మతాచార్యుల్లోకూడా ఈ విషయ ములో ఏకాభిప్రాయం మనపడదు. "హిందూ ధర్మంలో ఈ ఆచార మెక్కడాలేదు. కొన్ని ప్రాంతాల్లో కులాచారమై యుండనోపు" అని ఒక రంటే, "దండకమండలాలు వదిలి వెళ్ళిన మనిషికి ధర్మమేమి తెలుసని" వెక్కిరించేవాడు మరొకడు. ఎవరూ కూడా నిర్ద్వంద్వంగా, "దేవుడిచ్చిన ప్రాణాన్ని మనిషి స్వయంగా తీసుకునే హక్కులేదు, విధవైనా ముత్తైనువైనా ధర్మబద్ధమైన జీవితం గడపాలి. వైధవ్యాన్ని పాపక్కరించు కోడానికి ప్రయత్నించారి కానీ, పోయిన వారితో పడిపోవారి అనుకోడం అవివేకం"అని నిక్కచ్చిగా ఎందుకు చెప్పలేదు? ఈ దురాచారాన్ని అరికట్టటానికి చట్టాలు ఎందుకు కావలసి వస్తున్నై? ఈ ఆచారానికి ఎందరి సర్దతో వున్నది కాబట్టే ఇలా చట్టం చేయవలసి వచ్చిందనుకోవాలి. క్రిమికీటకాదుల ప్రాణాలు రక్షాతీయ కూడదనే ఈ మన ఉత్తమ సమాజంలో తోటి మనిషి మీద ప్రేమలేదు: కరుణ లేదు.

పొడుగున పున్న చైనాలో, పూర్వ కాలాన ఇంతకన్నా విచిత్రమైన సహగమన ఆచార మొకటుండేది. మన దేశంలోని రాజవంశాల్లో మరణిం చిన రాజుతోపాటు అంతఃపురస్త్రీందరూ "స్వచ్ఛందంగా" చితిలో ప్రవేశించి నట్లు మన చరిత్రకారులంటారు. పూర్వ కాలపు చైనాలో రాజు మరణిస్తే అతడితోపాటు మరెందరో విధాయకంగా మరణించవలసి వచ్చేది. మృతి చెందిన రాజును శవపేటికలోపెట్టి ఖననానికి ఊరిబయటకు తీసుకువెళ్ళే వాళ్ళు. అక్కడొక విశాల మైనగొయ్యి తీసేవాడు. దాని లోపం మధ్యలో ఒక చిన్న గుంటచేసి. అందులో ముందుగా ఒక కుసకాన్ని పాతిపెట్టేవాడు. మనదారంలోని ధర్మరాజు తాను స్వర్గానికి వెళ్ళేప్పుడు కుసకాన్ని వెంటబెట్టుకువెళ్ళాడంటాడు. ఈ చైనా రాజులు కూడా అలా మర ణించినపుడు స్వర్గానికే వెళ్తారని అను కొనే వాడుకాబట్టే, ఒకరాజాన్ని లోపే తీసుకు వెళ్ళాల్సిందేనని అవి ప్రాయ మేమో మనకు చెప్పేదు. ఏది ఏమైనా రాజు భక్తే, విశ్వసనీయమైన ఇంకు వుగా మరొందిన మనకానికి చావు తప్ప దన్నమాట.

"ఆ మనక శవం మీద ఈ రోజు శవపేటికను భద్రంగా పుంచేవాడు, పేటిక నుండి గోలమైన నేల మట్టు, పరిహేను ఇరవై మీటర్ల పొడుగున నాలుగువైపులా చెక్కలు అమర్చేవాడు. ఈ చెక్కలమైన, శవపేటిక చుట్టూనా రాజుగారిలో, సహా పరంలోకి ప్రయా ణించవలసిన అనేకమంది అంతరంగి కులను, ముఖ్యులనుంచి, అల్పులను సంహరించి, అశేషాలన్నిటినీ జాగ్రత్తగా చుట్టూ అమర్చేవాడు" అని ప్రాస్తాడు విక్టర్ వాటసన్, "చైనా నాగరికత ప్రారంభదశలు" అనే తన పుస్తకంలో.

ఈ విధ ఆదారం మనదేశంలో కూడా ఏదో కొద్దిరూపంలోనైనా ఉండే ఉండవచ్చు. లేకపోతే "రాచపీనుగు తోటే నలుగురైనా రేపుకు వెళ్ళ కుండా ఉరికోపోదు" అనే లోకోక్తి పుట్టి వుండేదికాదు. ఇంకాసయం, సర్దార్ పటేల్ మహాశయుడు రాచరికాన్ని రద్దు చేశాడు కాబట్టి సరిపోయింది. లేకపోతే "రాజుతోపాటు అతడి బంధుమిత్ర పరివార సభ్యులంతా అతడితో ఎదో ఎక్కారిసిందే" అని పట్టు జట్టీ వుండే వాడు మన మతవాదులుడు!

— నీలంరాజు లక్ష్మీప్రసాద్

"గూఢచారి 117" ఊటీ విశేషాలు

సూపర్ స్టార్ కృష్ణ గూఢచారి 117గా గ్రేజీ డైరెక్టర్ కోడిరామ కృష్ణ దర్శకత్వంలో శ్రీ విజయకల్యాణి మూవీస్ పతాకంపై ప్రముఖ నిర్మాత ఎం. నరసింహారావు సారథ్యంలోయువ నిర్మాతలు డి. మురళి, సి.హెచ్.గాంధీ నిర్మిస్తున్న భారీ సినిమా స్కోప్ చిత్రం షూటింగ్ పదిరోజులపాటు ఊటీలో జరిగింది.

కృష్ణ, భానుప్రియ, మహేష్‌బాబు లపై టీ వెరైటీ సాంగ్,మహేష్‌బాబుతో అడుగడు డాన్సర్స్ పాల్గొనగా ఓ బ్రేక్ డాన్స్ సాంగ్, కృష్ణ, నూతనసటుడు రామచంద్రసింగ్ పాల్గొన్న డోట్ చేజింగ్, హీరో కృష్ణ పదమంది విలన్స్‌తో ఎంతోరిస్కు తీసుకొని చేసిన సైట్, కృష్ణ,భానుప్రియ,మహేష్ మురళీమోహన్, గిరిబాబు, గొల్లపూడి పాల్గొన్న కొన్ని ముఖ్య సన్నివేశాలు ఈ షెడ్యూలులో చిత్రీకరించాడు,

రొటీన్ చిత్రాలకు భిన్నంగా... ఓ డిఫరెంట్ స్టయిల్‌లో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు దర్శకులు కోడి రామకృష్ణ చెప్పారు. గూఢచారి 116 చిత్రంలా గూఢచారి 117 కూడా అందర్నీ అలరిస్తుందని హీరో కృష్ణ అన్నాడు. భారీ ఎత్తున నిర్మిస్తున్న ఈ చిత్ర నిర్మాణంలో సంపూర్ణ సహకారం అందిస్తున్న అందరికీ కృతజ్ఞతలు తెలియజేసారు నిర్మాతలు డి. మురళి, సి.హెచ్. గాంధీ.

జూన్ 9 నుండి 20 వరకు జరిగే షెడ్యూలులో మూడు పాటలు, కొన్ని ముఖ్య సన్నివేశాలతోపాటు 5 లక్షల రూపాయల వ్యయంతో కైమాక్స్ చిత్రీకరించడంతో "గూఢచారి 117" చిత్రం పూర్తవుతుందని డి. మురళి తెలియజేసారు.

ఆగస్టులో విడుదలయ్యే ఈ భారీ చిత్రంలో ... కృష్ణ, భానుప్రియ, మహేష్‌బాబు, మురళిమోహన్, గొల్లపూడి, గిరిబాబు, అహుతిప్రసాద్, కింగ్‌కాంగ్, గోపి, ప్రియాంక, నటిస్తున్నారు. సత్యానంద్, దర్శకత్వ, కె.యస్. హరి, శివసుబ్రహ్మణ్యం, రామచంద్రసింగ్, తాళ్ళపల్లి రమేష్, సాహుల్, వి. పట్టాభి, బత్తుల నాగేశ్వర రావు, బాబు, నాగేందర్, ఎస్. రామారావు, సి. దేవీప్రసాద్, పూసల రాధాకృష్ణ, వడ్డీ రామానుజం సాంకేతిక కాబట్టి నిర్వహిస్తున్న ఈ చిత్రానికి నిర్మాణ సారథ్యం : ఎం. నరసింహారావు, నిర్మాతలు : డి. మురళి, సి.హెచ్. గాంధీ, కథ-స్క్రీన్‌ప్లే, దర్శకత్వం : కోడిరామకృష్ణ.

— బి.వీ. రాజు

ఆలేరు సమస్యలు పరిష్కరించాలని కలెక్టరుకు విజ్ఞప్తి

ఆలేరు, మే 26: నల్లగొండ జిల్లా కలెక్టరు శ్రీ వి.దయాకర్ ఈనెల 20న తేదీన ఆలేరుకు వచ్చారు. ఈ సందర్భ ముగా ఆలేరు పట్టణంలోని సమస్యలను గూర్చి పట్టణ ఎస్.ఎఫ్.ఐ. అధ్యక్షుడు, 10 వ వార్డు సభ్యుడు శ్రీ ఆకవరం మోహనరావు కలెక్టరుకు విజ్ఞాపన పత్రాలను సమర్పించారు. ఆలేరు గ్రామ పంచాయతీ 12 వ వార్డు క్రింద ఉన్న రామ సముద్రంలోని 80 కుటుంబాలు చెందినవారు కొన్ని ఏళ్ళతరబడి అక్కడ ఉంటున్నారని. వారు నడిచే దూర్గంలో కొందరు వ్యవసాయ దారులు గోతులు తీయడంవల్ల వారికి ఆలేరుకు రావడానికి కష్టంగా ఉందని వెంటనే బాటను నిర్మించాలని ఆయన కలెక్టరును కోరగా రామ సముద్రం బాటను నిర్మిస్తామని హామీ ఇచ్చారు.

ఆలేరు పట్టణానికి చుట్టు ప్రక్కల గ్రామాలనుంచి 500 మంది దాలికలు ఉన్నత విద్యాభ్యాసానికి వస్తున్నారని ఉన్న ఒకే ఉన్నత పాఠశాలలో వెయ్యిమందికి పైగా ఉన్నారని వారి కోసం ప్రత్యేక పాఠశాల కావాలని కోరుతూ నాలుగురోజులుగా పిలే నిరాహారదీక్షలు చేశామని, ఆదివిధంగా ఆలేరులో ప్రభుత్వ జూనియర్ కళాశాల బదు సంవత్సరాల క్రితం ఏర్పడి ఇంత వరకు స్వంత భవనం లేక హైస్కూలులో షిఫ్ట పద్ధతిలో నడుస్తున్నదని దీని వల్ల హైస్కూలు, కళాశాల విద్యార్థులు పడుతున్నారు కలుగుతుందని వెంటనే కళాశాలకు స్వంతభవనం సమకూర్చాలని విజ్ఞాపన పత్రంలో కోరారు.

ఆలేరు పట్టణంలో 600 వీధి కుటుంబాలకు రేషన్‌కార్డులు లేవని వారికి మార్కెట్‌లో కొనలేని పరిస్థితి ఏర్పడిందని వారికి రేషన్‌కార్డులు మంజూరు చేస్తూ దిద్యం కోరారు చెందాలని అయన కోరారు. ఆలేరు పట్టణంలో వివిధ కులాలకు చెందిన 340 మంది కుటుంబాలకు మంజూరైన ఇందిర్లమ్మ పథకం పంచాయితీలో డాబాన్ని నివారించాలని కోరగా ఆగస్టు నెలాఖరుకు వీటిని పంచిపెట్టేస్తామని కలెక్టరు హామీ ఇచ్చారు.

ఆలేరు మండలం నుండి ఇసుక అక్రమంగా రవాణాజరగడం దక్కిమిలా తాడు నల్లగొండ ప్రజాసదస్సులో విజ్ఞప్తిచేయటంవల్ల అది ఆగిపోయిందని కాన ఈమధ్యకాలంలో తూర్పుగూడెం, కొల్లూడు, శాయిగూడెం ఇసుక అక్రమంగా రవాణా జరుగుతుందని దీనివల్ల ఆలేరులో మరం తీవ్ర మంచినీటి సమస్య ఏర్పడే అవకాశముందని వెంటనే ఈ అక్రమ రవాణాను నిలుపుచేయాలని శ్రీమోహనరావుకలెక్టరుకువిజ్ఞప్తిచేశారు. ఆలేరు మండల రెవిన్యూ కార్యాలయంలో మాజీ పట్వారీలు తమ పదవులు పోయినా కార్యాలయ అధికారులతో కుమ్మక్కై రెవిన్యూకు సంబంధించిన పనులు చేపట్టి ప్రజలను ఇబ్బందిపెడుతూ తమ పూర్వపు అధికారాలను చెలాయిస్తున్నారని వారిని వెంటనే ఆ పనులనుండి తొలగించాలని శ్రీ ఆకవరం మోహనరావు విజ్ఞాపనపత్రంలో కలెక్టరుకు నివేదించాడు.

కల్లుమడిలో గ్రామోదయ క్రింద ఆయిల్ రోటరీ

శింగనమల, మే 26: శింగనమల మండల పరిధిలోని "కల్లుమడి" గ్రామములో గ్రామోదయ పథకం క్రింద అయిల్ రోటరికి నిధి మంజూరైన "ఆయిల్ రోటరి"ని శింగనమల మండలాధ్యక్షులు శ్రీ తరిమెల నేషా నందరెడ్డి ఈ నెల 17న ప్రారంభించారు.

కల్లూరు ఆర్.ఎస్. స్టేట్ బాంక్ బ్రాంచి మేనేజరు శ్రీ వి.వి.రాజు ముఖ్య అతిథిగా విచ్చేసారు.

కల్లుమడికి చెందిన శ్రీ డి. భాస్కర నాయుడు అనే నిరుద్యోగ యువకునికి "గ్రామోదయ పథకం" క్రింద ఆయిల్ రోటరీ మంజూరైంది. (కం)

ఉపకార వేతనాలకై దొంగ సర్టిఫికెట్లు

ఆలేరు, మే 26: ఆలేరు పట్టణములో బి.సి. వర్గానికి చెందిన కొందరు ముస్లింలు, ఎం.ఆర్.ఓ. కార్యాలయం నుంచి, బి.సి. సర్టిఫికెట్లు సంపాదించి పేద బి.సి, ముస్లిం విద్యార్థులకు రావలసిన స్కాలర్ షిప్పులను ప్రభుత్వ పాఠశాలల్లో దొంగలని ఇది దారుణమని, ప్రభుత్వం వెంటనే సమగ్ర దర్యాప్తు జరిపి బి.సి. విద్యార్థులకు న్యాయంకలుగజేయాలని ఈ అక్రమాలకు పాల్పడే వారిపై దర్యాప్తుకోవాలని ఆలేరు మండలం కో-ఆప్టెడ్ సభ్యులు శ్రీ సులాం దస్తగిరి ఒక ప్రకటనలో కోరారు.

ముఖ్యమంత్రిపై శీనయ్య విమర్శలు

ధర్మవరం, మే 26: స్థానిక గవర్నమెంట్ జూనియర్ కళాశాల గ్రౌండ్ నందు ఈనెల 19వ తేదీన సాయంకాలం 6 గంటలకు శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి ప్రసంగించారు. మాజీ రెవిన్యూమంత్రి శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి ప్రసంగంలో తెలుగుదేశం అధ్యక్షుడు, ముఖ్యమంత్రి శ్రీ యన్. టి. రామారావు పాలనను విమర్శించారు. ప్రభుత్వంలో వున్న కొన్ని ఉద్యోగాలు రద్దుచేసి, ఖాళీ ఏర్పడిన వాటిల్లో ఉన్న ఉద్యోగస్థులైనవారే ఆ పనిని కొనసాగించాలని. క్రొత్త ఉద్యోగాలు యివ్వకుండా, విద్యోగ సమస్యను మరింత సమస్యగా మార్చి, 75 శాతం మగవాళ్ళకి ఉద్యోగాలు కల్పిస్తామని ఉన్న ఉద్యోగాలు రద్దు చేయడం. తాను పదవిలో ఉన్నప్పుడే కాషాయవస్త్రాలు ధరించడం, ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మాజీమంత్రి శ్రీ శీనయ్య వివరించారు.

చంద్రబాబునాయుడు పూర్వం 1½ ఎకరా భూమి సాగుచేసి బ్రతికేవాడు. అట్లాంటివాడు యిప్పుడు 500 కోట్లకు అధిపతియై, నగం రాజ్యం పాలించుచున్నాడని, శ్రీ చంద్రబాబు నాయుడు లంచాలు తీసుకొని ఉద్యోగాలిప్పిస్తున్నట్లు శ్రీనివాసులురెడ్డి ఆరోపించారు.

శ్రీ రామారావు వైతలను దాగా అణగద్రొక్కి వారిని పూర్తి నిరాశ్రయులను చేశారని. వైసుం ఆకలి చావులు, 18 మంది కార్మికుల ఆకలిచావులకు శ్రీ రామారావే కారణమని ఆయన తీవ్రంగా విమర్శించారు. శ్రీ రామారావు గద్దె దిగాలని, ఆయన పాలనలో లంచగొండితనం అధికంగా వుందని, శ్రీ రామారావుకు ధన కాంక్ష, పదవీకాంక్షలున్నాయని శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి అన్నారు.

మహానాడు కార్యక్రమానికి విచ్చలవిడిగా చందాలు వసూలుచేసి 5 కోట్లతో ఊటీలో భవనం నిర్మిస్తున్నారు. ఈలాంటి నిర్మాణాలు దండగపడ్డు అని, శ్రీ ఎన్.టి.ఆర్ ఒక నియంత, హిట్లర్ అని, డిక్టేటర్ అని శ్రీ శ్రీనివాసులురెడ్డి అన్నారు.

తాను అనంతపురం జిల్లా ఉరవకొండలో బహిరంగసభలో ప్రసంగిస్తూంగా కొందరు రాళ్ళు, చెప్పులు విసిరారని, తనపై హత్యాప్రయత్నం చేయడానికి శ్రీ రామారావు గూండాలను ఏర్పాటు చేశారని, తనకు తగిన రక్షణ కల్పించలేదని, శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి విమర్శించారు.

ఎన్.టి.ఆర్. నరరూప రాక్షసుడు, శవపూజలు చేసే నరహంతకుడని, ఇప్పటికి శ్రీ ఎన్.టి. రామారావు వద్ద 500 కోట్ల రూపాయలకు పైగా ఆస్తి ఉందని శ్రీ రాజీవ్‌గాంధీ పాలనయే దేశానికి రక్షయని దేశాన్ని కాంగ్రెస్ పాలన ఒక్కటే కాపాడగలదని శ్రీ ఎన్. శ్రీనివాసులు రెడ్డి తన ప్రసంగంలో అన్నారు.

(3 వ కాలం తరువాయి)

నిధులు విడుదలచేయాలని ఆలేరు మండల అభివృద్ధి అధికారి శ్రీ ఎస్. ఎట్టయ్య కలెక్టరుకు విజ్ఞప్తిచేశారు. గ్రామీణ నీటి సరఫరా బలహీనవర్గాల గృహనిర్మాణం మొదలైన అభివృద్ధి కార్యక్రమాలు సక్రమంగా పూర్తయ్యేందుకు ప్రత్యేక పర్యవేక్షణకు ఆలేరు, యాదగిరిగుట్ట మండలాలకు నెట్టాడ అధికారుగా ఆలేరు ఎం. డి. ఓ. శ్రీ ఎం. ప్రతాపరెడ్డి నియమితులయ్యారు.

మహిళలకు స్వయం ఉపాధి శిక్షణ

కడప, మే 26: మురికివాడలలో నివసించే మహిళలకు స్వయంఉపాధి కల్పించి వారి జీవనోపాధిని మెరుగు పరచాలనే లక్ష్యంతో పట్టణ మౌళిక సేవాసంస్థ ఇతరసంస్థల సహకారంతో వివిధ శిక్షణాకార్యక్రమాలను చేపట్టిందని జిల్లా సహాయ సమన్వయకర్త శ్రీ మహమ్మద్ అజ్మతుల్లా తెలియజేశారు. అంతేగాక తమ సేవాసంస్థ జిల్లాలోని వివిధ మురికివాడలలో ఆరోగ్యసేవా శిబిరాలను నిర్వహించి తద్వారా మురికివాడలలో నివసించేవారికి వైద్య ఆరోగ్య పథకాలు కల్పిస్తున్నదని తెలియజేశారు.

కడప పట్టణ మురికి వాడలలో నివసించే 20 మంది మహిళలకు టేలరింగ్ శిక్షణ ఇచ్చే శిబిరాన్ని గత శుక్రవారం ఉదయం స్వయం ఉపాధి కల్పనా సంస్థ ప్రాంగణంలో ప్రారంభించారు.

శిక్షణా శిబిరాన్ని పురపాలకసంఘ కమీషనరు శ్రీ సి. శివశంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ ప్రభుత్వం స్వయం ఉపాధి కల్పనకు ఉద్దేశించి అందించే శిక్షణం సద్వినియోగపరచుకొని తద్వారా స్వయం ఉపాధి సాధనకు కృషి చేయాలని ఉద్బోధించారు.

ఈ సమావేశానికి అధ్యక్షతవహించిన స్వయం ఉపాధికల్పన సంస్థ ప్రధాన కార్యనిర్వాహక అధికారి శ్రీ పి. అబ్దుల్ రహీమ్ మాట్లాడుతూ తమసంస్థ బేకరి యూనిట్లలో గత సంవత్సరం 100 మంది మహిళలకు శిక్షణ యివ్వటం జరిగిందని తెలిపారు. రెండు నెలల పాటు జరిగే ఈ శిక్షణలో ప్రతి అభ్యర్థికి శిక్షణ కాలంలో నెలకు వంద రూపాయలు చొప్పున స్టయిపండ్ యివ్వడం జరుగుతుందన్నారు. తమ సంస్థ కంప్యూటర్ కార్యక్రమములో కూడా శిక్షణ యిస్తున్నదని ఇది రాయలసీమలో మొట్టమొదటిదని తెలిపారు.

అంతేగాక ఆటోం మెకానిజంలోను, పర్రంగి హస్తకళలలోను, భూగర్భ జలాల సర్వేలోను, పెలివిజన్ సెట్ల నిర్మాణంలోను, రెఫ్రిజిరేటర్లు మరియు ఎయిర్ కండిషనర్ల మరమ్మతులలోను కావలసిన శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.

మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, సమగ్ర శిశు అభివృద్ధి ఆరోగ్య అధికారి డాక్టర్ జయరాజ్‌కుమార్ ప్రసంగించారు. కమ్యూనిటీ ఆర్గనైజర్ కుమారి సరోజారెడ్డి వందనసమర్పణ చేశారు. (వి)

యుద్ధ ప్రాతిపదికపై మంచినీటి సౌకర్యం

ఆలేరు, మే 26: ఎండాకాలంలో మంచినీటి సమస్యగల గ్రామాలలో బోరింగులు సక్రమంగా పనిచేసేట్లుచూడాలని చెడిపోయిన బోరింగులను రిపేరు చేసేందుకు పనిముట్లు సరఫరా చేయబడినాయని, యుద్ధ ప్రాతిపదికపై ఈ సమస్యను పరిష్కరించాలని నల్లగొండ జిల్లాకలెక్టరు శ్రీ వి. దయాకర్ ఈ నెల 20న ఇక్కడ పత్రికాగోష్ఠిలో అదేశించారు.

ఆలేరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద వెంటనే బోరింగు పనే యాలని, నిర్మాణంలో ఉన్న గ్రంథాలయ భవనం పూర్తయ్యేందుకు అదనంగా నిధులు మంజూరుచేయాలని, గిరిజనులకు సామూహిక నేస్యపు బావులు త్రవ్వుకునేందుకు నిధులు ఇవ్వాలని, పనులు వేగంగా చేపట్టేందుకు కృషిచే

(మిగతా 8 వ కాలంలో)

సినిమా వార్తలు

డాన్స్ సాంగ్, కృష్ణ, నూతననటుడు రామచంద్రసింగ్ పాల్గొన్న డోట్ చేజింగ్, హీరో కృష్ణ పదమంది విలన్స్‌తో ఎంతోరిస్కు తీసుకొని చేసిన సైట్, కృష్ణ,భానుప్రియ,మహేష్ మురళీమోహన్, గిరిబాబు, గొల్లపూడి పాల్గొన్న కొన్ని ముఖ్య సన్నివేశాలు ఈ షెడ్యూలులో చిత్రీకరించాడు,

రొటీన్ చిత్రాలకు భిన్నంగా... ఓ డిఫరెంట్ స్టయిల్‌లో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు దర్శకులు కోడి రామకృష్ణ చెప్పారు. గూఢచారి 116 చిత్రంలా గూఢచారి 117 కూడా అందర్నీ అలరిస్తుందని హీరో కృష్ణ అన్నాడు. భారీ ఎత్తున నిర్మిస్తున్న ఈ చిత్ర నిర్మాణంలో సంపూర్ణ సహకారం అందిస్తున్న అందరికీ కృతజ్ఞతలు తెలియజేసారు నిర్మాతలు డి. మురళి, సి.హెచ్. గాంధీ.

జూన్ 9 నుండి 20 వరకు జరిగే షెడ్యూలులో మూడు పాటలు, కొన్ని ముఖ్య సన్నివేశాలతోపాటు 5 లక్షల రూపాయల వ్యయంతో కైమాక్స్ చిత్రీకరించడంతో "గూఢచారి 117" చిత్రం పూర్తవుతుందని డి. మురళి తెలియజేసారు.

ఆగస్టులో విడుదలయ్యే ఈ భారీ చిత్రంలో ... కృష్ణ, భానుప్రియ, మహేష్‌బాబు, మురళిమోహన్, గొల్లపూడి, గిరిబాబు, అహుతిప్రసాద్, కింగ్‌కాంగ్, గోపి, ప్రియాంక, నటిస్తున్నారు. సత్యానంద్, దర్శకత్వ, కె.యస్. హరి, శివసుబ్రహ్మణ్యం, రామచంద్రసింగ్, తాళ్ళపల్లి రమేష్, సాహుల్, వి. పట్టాభి, బత్తుల నాగేశ్వర రావు, బాబు, నాగేందర్, ఎస్. రామారావు, సి. దేవీప్రసాద్, పూసల రాధాకృష్ణ, వడ్డీ రామానుజం సాంకేతిక కాబట్టి నిర్వహిస్తున్న ఈ చిత్రానికి నిర్మాణ సారథ్యం : ఎం. నరసింహారావు, నిర్మాతలు : డి. మురళి, సి.హెచ్. గాంధీ, కథ-స్క్రీన్‌ప్లే, దర్శకత్వం : కోడిరామకృష్ణ.

— బి.వీ. రాజు

అనంతపురంజిల్లా గ్రామాలలో తీవ్ర నీటి ఎద్దడి

శింగనమల, మే 26: అనంతపురం జిల్లాలోని పలు గ్రామాలు మంచినీటి ఎద్దడినెదుర్కొంటున్నాయి. ముఖ్యంగా ధర్మవరం డివిజన్‌లోని తాడిపత్రి, బత్తలపల్లి మండలాలలో నీటి ఎద్దడి తీవ్రంగా వుంది. ఉన్న కొద్దిపాటి బోర్లలో కొన్ని చెడిపోగా, హోరిల్సు సరిగా లేక మరికొన్ని, నీరు లేక యింకొన్ని పోగా కొద్ది బోర్లు మాత్రం నీటిని సరఫరా చేస్తున్నాయని. అయితే ఆ నీరు తమ గ్రామాలకు చాలటంలేదని పలు గ్రామాల ప్రజలు తెలిపారు.

ముఖ్యంగా తాడిపత్రి మండలంలోని కుసుగుల్లి, దాడితోట గ్రామాలలో కొన్ని బోర్లు హెచ్చు. హోండిల్సు లేక నిచ్చిపోయినట్లు తెలుస్తోంది. చిన్నకొండాయపల్లి పుల్లనారాయణపల్లి గ్రామాలలో కొన్ని బోరులో పైపులు పాడైనట్లు ఆ గ్రామస్థులు తెల్పారు. కాగా కోడేకంట్ల రామాపురం గ్రామంలో కూడా నీటి సమస్య చాలా వుంది. చిల్లదారిపల్లి గ్రామంలో 9 బోర్లుండగా, రెండుబోర్లలో మాత్రం నీరొస్తున్నదని గ్రామస్థులు తెలిపారు.

బత్తలపల్లి మండలంలోని గరికలపల్లి గ్రామంలో రెండుబోర్లు రిపేరి కావాల్సి వుందని, ఇక్కడ మొత్తం ఉప్పునీరే వస్తున్నదని, యీ గ్రామానికి రక్షిత నీటి పథకం మంజూరైందని, యీ పథకాన్ని వెంటనే పూర్తి చేసేందుకు అధికారులు ప్రయత్నించాలని ఆ గ్రామ సర్పంచ్ శ్రీ పి.టి. కృష్ణమాచార్లు చెప్పారు.

అలాగే జలాలపురం, చెత్తారం పల్లి గ్రామాలలో కూడా నీరు సరిగా రాక, త్రమ్ములనుండి నీరు తెచ్చుకుంటున్నారని, జలాలపురంలో రక్షిత నీటి పథకం మంజూరైందని, నెత్తారం పల్లిలో వాటర్‌వర్క్సు ప్రారంభించలేదని ఆయన చెప్పారు.

చేర్లుచుడుగు గ్రామంకాల్వదగ్గరున్న బోరులో నీరు చాలా తక్కువగా వస్తోందని, పైపులుమార్చాల్సివుందని. హరిజన వాడలోని బోరుకు, రోర్డు సమీపాన గంబోరుకు బెడ్డింగులు అవసరమని ఆ గ్రామస్థులు మరియు బోర్ల సురక్షిత దారుడు అయిన శ్రీ కె. చిన్నకేశవ రెడ్డి తెలిపారు.

ముప్పూడు పంచాయతీలోని రాఘవంపల్లిలో నీరు సరిగారాక, హరిజనవాడ నుండి నీటిని తెచ్చుకుంటున్నారు.

మండల కేంద్రమైన బత్తలపల్లిలో కూడా అధికంగా నీటిఎద్దడి కలదని సర్పంచ్ అన్నాడు. బస్టాండు, మండల కార్యాలయంధాకా నీటిసరఫరా ఒక మోస్తరుగా వుందని, గ్రామానికి చాలా లబ్బందిగా వుందని. పుస్న బోర్లు (హరిజనవాడలో) పనిచేయటం లేదని, బస్టాండు సమీపానగల ఒక బోరు పని చేయటంలేదని చెబుతూ పోల్లమర్రిదగ్గర వేసిన రిగ్గు నుండి మరో పైపులైను వేయాల్సిన అవసరముందని, యిందుకై యిటీవలు యీ విషయాన్ని గ్రామపంచాయతి సమావేశంలో చర్చించటం జరిగిందని ఆయన చెప్పారు. (కం)

బదిలీలకు స్వస్తిచెప్పాలి

కడప, మే 26: జిల్లా ప్రజాపరిషద్‌లో పని చేస్తున్న ఉపాధ్యాయులను సొంత రెవిన్యూ డివిజన్‌కు నుంచి ఇతర రెవిన్యూ డివిజన్‌కు బదిలీచేయాలన్న ప్రభుత్వ ఉత్తర్వులకు స్వస్తిచెప్పాలని తెలుగుదేశంపార్టీ శాసనసభ్యులు ముఖ్యమంత్రికి వినతిపత్రాలు సమర్పించుకొన్నారని తెలిసింది. ఈ సమస్యను సానుభూతితో పరిశీలిస్తానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు కూడా తెలిసింది.

బదిలీలు చేయడంవల్ల దాదాపు 35 లక్షల రూపాయలు ప్రభుత్వం వ్యయం చేయవలసివస్తుందని, రాష్ట్రీ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా పొదుపు కార్యక్రమం క్రింద ఉపాధ్యాయుల బదిలీల నిర్ణయానికి స్వస్తిచెప్పడం ఎంతో సముచితంగా వుంటుందని ముఖ్యమంత్రికి సమర్పించిన వినతిపత్రంలో వారు విజ్ఞప్తి చేశారని. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా అయితే దాదాపు పదికోట్ల రూపాయలు ఖర్చు కాగలదని పలువురు రాజకీయపక్షాలు ముఖ్యమంత్రిని కోరారని తెలిసింది.

టీచర్ల బదిలీలకు స్వస్తి చెప్పవలసిందిగా జిల్లాప్రజాపరిషద్ చైర్మన్ శ్రీ సి. యం. బలరామిరెడ్డి ముఖ్యమంత్రి శ్రీ రామారావును కోరనున్నట్లు కూడా తెలిసింది.

నూతనంగా ఏర్పడిన చిన్నచౌకు పోలీసుస్టేషన్ పరిధిలోనికి దిగువ కన బడిన గ్రామాలు వస్తాయి.

1) పాత కడప క్రింద మోడమీద పల్లె, గంధి.

2) ఉక్కాయపల్లి క్రింద దేవుని కడప, నాగాయపల్లె.

3) చిన్నచౌకు క్రింద శంకరాపురం, కొండాయపల్లి, ముద్రానపల్లి, పక్కిడిపల్లి, బుడ్డాయిపల్లి, చంద్రారెడ్డి పల్లి.

4) పల్లంపల్లి క్రింద రామరాజుపల్లి.

కడప మునిసిపాలిటీకి తూర్పుదిశన నూతనంగా ఏర్పడిన ఈ చిన్నచౌకు పోలీసుస్టేషన్ వుంటున్నదని అయన వివరించారు. (వి)

మహారాష్ట్రి రైతు ఉద్యమ నాయకుడు శ్రీ శరద్‌జోషి సంధ్యాలలో 19వ తేదీన మున్సిపల్ హైస్కూల్ మైదానంలో బహిరంగసభలో ప్రసంగిస్తున్న దృశ్యం. సభాధ్యక్షుడు రైతు నాయకుడు శ్రీ బి. పుల్లారెడ్డిని, కర్నూలుజిల్లా రైతు సంఘం అధ్యక్షుడు యస్. వి. శంకరరెడ్డిని, మిగిలిన రైతు నాయకులు శ్రీ హరిశ్చంద్రారెడ్డి, శ్రీ రామనుజ్వారెడ్డి ప్రభృతులను ఇందులో చూడవచ్చు

దినఫలం

గంటల పంచాంగం

శ్రీ విభవనామ సం. జ్యేష్ఠ మాసం. శు. ఏకాదశి, శుక్రవారం.

1988 వ సం. మే 27, శుక్రవారం, శు. ఏకాదశి సా: 5-28 హస్త: సా: 2-48. వర్జ్యం: రా. 11-18 మొదలు 1-0 వరకు.

1988 వ సం. మే 28: శనివారం. శు. ద్వాదశి: సా: 6.14 చిత్రా. సా: 4-17. వర్జ్యం: రా. 10-4 మొదలు 11.43 వరకు.

27-5-1988 శుక్రవారం

శక సం. 1910.-అ.జ్యేష్ఠం- 6

మేషం: మీడ వస్తు విక్రేతలయితే మేలే. మీడ చలన చిత్ర రంగాన ప్రమించే వారయితే లాభప్రదమే.

స్వయం ఉపాధికల్పన సంస్థ ద్వారా కడప పట్టణంలోని నురికి వాడలో నివసించే 20 మహిళలకు బేకరీ యూనిట్ నిర్వహణలో శిక్షణ ఇచ్చే శిబిరాన్ని ఈనెల 20న ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ప్రసంగిస్తున్న డైరెక్టర్ సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి శ్రీ వి. అబ్దుల్ రహీం.

డ్రాక్రా పథకం: రు 60 వేలు

గుత్తి, మే 26:

పెద్దవడుగూడు మండలంలోని బిల హీనవర్గాల వారికి డ్రాక్రా పథకం క్రింద, డి.ఆర్.డి.ఎ. రు. 60 వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ పథకం క్రింద పెద్దవడుగూడు గ్రామంలో డ్రెస్‌మేకింగ్ సెంటర్‌కు రు 15 వేలు, రావులుడికి గ్రామంలో డ్రెస్‌మేకింగ్ సెంటర్‌కు 15 వేలు, ఈతదావల అల్లకం పరిశ్రమకు రావులుడికి గ్రామానికి రు. 15 వేలు, వెంటాపల్లి గ్రామానికి రు 15 వేలు అందించారు. రావులుడికి గ్రామంలో జరిగిన సమావేశానికి ఆ గ్రామ సర్పంచ్ శ్రీ రాయిరెడ్డి అధ్యక్షత వహించగా, పెద్దవడుగూడు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు శ్రీ జి. పెద్ద ఓబుళ రెడ్డి లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందజేశారు. శ్రీ, శివపరమే మాధికారిణి శ్రీమతి వి. సుబ్బలక్ష్మి డ్రాక్రా పథకం వివరాలను తెలియజేశారు. గ్రామాభివృద్ధి అధికారి శ్రీ లింగారెడ్డి వందన సమర్పణ కావించారు. (కం)

ఆంధ్రాలో అలూమినియం ఫ్యాక్టరి స్థాపన జరగదా?

కుడుగుంట, మే 26: కే నిజాబాద్ జిల్లా కృష్ణదేవిపేట వద్ద అల్యూమినియం కర్మాగారం స్థాపించబడు గతంలో ప్రతిపాదన వచ్చింది. అయితే ఇటీవల మంత్రి పోతేదార్ ప్రభుత్వ దృష్టికి ఎటువంటి ప్రతిపాదన లేదనడంతో ఈ ప్రాంత ప్రజలు నిరసన వ్యక్తం చేస్తున్నారు.

సోవియట్ యూనియన్ సహకారంతో ప్రభుత్వరంగ సంస్థ భారత అల్యూమినియం కంపెనీ ద్వారా ప్రతి సంవత్సరం 8 లక్షల టన్నుల అల్యూమినియం ఉత్పత్తి మన రాష్ట్రంలో నిజామాబాద్ జిల్లా కె. డి. పేటవద్ద అల్యూమినా కర్మాగారం ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదనచేసి సుమారుగా 16 సంవత్సరాలైంది.

ఈ జిల్లాలోని ఏకైక ప్రాంతాల్లో విస్తారంగా లభ్యమయ్యే బాక్సైట్ విషపాలను వినియోగించటం ద్వారా సాలిన 8 లక్షల టన్నుల అల్యూమినాను ఉత్పత్తి చేయాలని ప్రతిపాదించింది. కాగా ఒరిస్సాలోని దయంతోడివద్ద ఏటా 8 లక్షల టన్నుల అల్యూమినియం ఉత్పత్తి చేసే ఇదే రకమైన కర్మాగారానికి సుమారు రు. 15 వేల కోట్ల పెట్టుబడితో ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయి. నిర్మాణం పూర్తయి ఉత్పత్తి స్థాయికి కూడా చేరుకుంది.

ఆంధ్రలో నెలకొల్పదలచిన ఫ్యాక్టరీ కోసం సోవియట్ యూనియన్ నిపుణులు 1975 నుంచి 1977 వరకు పూర్తి పరిశోధన నర్వేచేసి 1978 నుదింపు వేదికను, 1979లో ఫ్యాక్టరీ నిర్మాణ సౌద్యాసౌద్యాలకు సంబంధించిన నివేదికను తాలియ. అల్యూమినియం సంస్థ (నెల్కో)కు సమర్పించారు. ఆ తదనాత ఈ కర్మాగారం నిమయం పడిగిన వడిందనే చెప్పాలి.

అయితే మన రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం కృషి లోపమే అల్యూమినా ఫ్యాక్టరీ ఏర్పాటు వెనుకబడడానికి కారణమని అర్థిస్తుంది.

ఇక్కడ కర్మాగారం నిర్మాణం జరిగితే సుమారుగా 15 వేల మంది నిరుద్యోగులకు ప్రత్యక్షంగాను పరోక్షంగాను ఉపాధి అవకాశాలు లభిస్తాయని వారు తమ నివేదికలో పేర్కొన్నారు.

ఈ ఫ్యాక్టరీ నిమయంలో ప్రభుత్వం పొరకమూపక పోరడానికి గల కారణాలను ఎత్తి చూపడానికి రాష్ట్ర మాజీ పారిశ్రామిక విద్యామంత్రి శ్రీ చింతకాయల అయ్యన్నపాత్రుడు అధ్యక్షుడుగా ఒక కార్యాచరణ సమితి ఏర్పాటయింది. త్రిపురా నెట్టి ప్రధాని రాజీవ్‌గాంధీని కలుసుకొని ఈ కర్మాగారం గురించి చర్చించాలని సుమారు ఏడుమాసాల క్రితం కార్యాచరణ సమితి నిర్ణయించింది.

ఏది ఏమైనా ఆంధ్ర రాష్ట్రంలో నిజామాబాద్ జిల్లా కె. డి. పేటలో అల్యూమినియం కర్మాగారం ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర కృషి చేయాలని, రాష్ట్ర పార్లమెంటు సభ్యులు, కర్మాగారం స్థాపనపై తీవ్రకృషి చేయాలని ఆంధ్రాకు అన్యాయం జరగకుండా పట్టుబట్టాలని ఈ ప్రాంతప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు. (నవా)

అగ్నిప్రమాదం

ఆలేరు, మే 26:

ఆలేరు మండలంలోని షారాజీపేట గ్రామంలో ఈనెల 13న జరిగిన అగ్నిప్రమాదంలో దూడల బాలరాజు అనేరైతు, రెండు గడ్డివాములు దగ్ధమయ్యాయి. సుమారు ఏడు వేల నష్టం జరిగిందని రాత్రి 9గంటలకు మంటలు లేవడంతో గ్రామస్థులు ఆర్పడానికి చేసిన ప్రయత్నాలు విఫలంకాగా రాత్రి 11గంటలకు భువనగిరి నుంచి హుటాహుటిగా వచ్చిన అగ్నిమాపక దళం మూడు గంటలకు మంటలు ఆర్పివేశారు. ఆలేరు ఎస్.ఐ శ్రీ లింగంపల్లి భాస్కరరావు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. నష్టపడిన రైతుకు ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయాలని ఆలేరు మండలం తెదే ప్రభావ కార్యదర్శి శ్రీ దూసరి సత్యయ్య నల్లగొండజిల్లా కలెక్టరుకు విజ్ఞప్తి చేశారు.

ధర్మవరంలో ఉచితనేత్ర చికిత్సా శిబిరం

ధర్మవరం, మే 26:

ధర్మవరం పట్టణము లయన్స్‌క్లబ్ ఆధ్వర్యములో జూన్ 3వ తేదీనుండి పదివరకు ఉచితనేత్ర చికిత్సాశిబిరమును ఏర్పాటుచేస్తామని లయన్స్‌క్లబ్ ప్రెసిడెంట్. శ్రీ జి. రాజగోపాల్, క్యాంపు చేర్మన్ శ్రీ లయన్ వి. వెంకటస్వామి ఒక ప్రకటనలో తెలిపారు.

